# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
| prajakshetram.in |

సంపుటి: 01 | సంచిక: 261 | హైదరాబాద్ | శుక్రవారం | 07-03-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


## క్రీ మీటింగ్

నేడు ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

25 మందికి సమాచారం 02

ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత రాజకీయాలపై చర్చ

పార్టీ కమిటీలపైనా చర్చించే అవకాశం





# వర్గీకరణకు జై

### మూడు గ్రూపులుగా ఎస్సీ కులాల కూర్పు

### సమన్యాయం కలిగేలా రిజర్వేషన్ ఫార్ములా

- అమలు చేసిన ఫస్ట్ స్టేట్‌గా తెలంగాణకు ఖ్యాతి
- 'సుప్రీం' తీర్పు తర్వాత 7 నెలలకు సాకారం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించని కసరత్తు
- మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ అమల్లోకి

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఎస్సీ వర్గీకరకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎస్సీ కులాలు, వాటికి అనుబంధంగా ఉన్న ఉప కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపింది. క్రీమీలేయర్ మినహా మిగిలిన సిఫారసులన్నింటికీ క్యాబినెట్ అంగీకారం ప్రకటించింది. లీగల్ చిక్కులకు

మిగతా 2వ పేజీలో

నిజాలు ముందే తెలిసినా

# ఎందుకు దాచారు..?

### కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై కేటీఆర్ ఆగ్రహం

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతదని.. నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలే

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆయన నిలదీశారు. ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందంటూ కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు

మిగతా 2వ పేజీలో





## 14 నెలల పాలనపై జనం ఏమనుకుంటున్నారు?

- గ్రౌండ్ రియాలిటీపై హైకమాండ్ స్పెషల్ ఫోకస్
- పదవులు ఎవరికిద్దాం.. పార్టీ పరిస్థితి ఏమిటి?
- ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం స్క్రీనింగ్
- 48 మంది నేతలతో వన్ టు వన్ మీటింగ్స్
- ఉగురోజుల్లో మీనాక్షికి రిపోర్ట్ అందజేత

02

## రేవంత్‌ది తెలంగాణ రైజింగ్ కాదు.. ఫాలింగ్

- ప్రజల కొనుగోలు శక్తిలో క్షీణత
- రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం కూడా నేలచూపులే చూస్తోంది
- కాంగ్రెస్‌పై హరీష్ సెటైర్లు



02

## సీఎం రేవంత్ రెడ్డికి భారీ షాక్

- భూసేకరణపై స్టే ఇచ్చిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 7కు వాయిదా



## గాలి మాటలకు సమాధానం చెప్పాలా?

- ప్రచారంలో నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడు
- ఆ విమర్శలకు ప్రజలే సరైన జవాబిచ్చారు
- సీఎం వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్



## ఎస్ఎల్‌బీసీకి చేరుకున్న క్యాడవర్ డాగ్స్

- కేరళ నుంచి వచ్చిన జాగిలాలు 02
- ఎయిర్ ఫోర్స్ చాపర్‌స్‌లో తరలింపు
- కీలకంగా మారనున్న జాగిలాల పాత్ర



నైతిక విజయం

## నాదే!

02

- ఓటమి బాధ్యతను పెంచింది
- కరీంనగర్ కాంగ్రెస్‌లో నాయకత్వ లోపం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

# నిజాలు ముందే తెలిసినా ఎందుకు దాచారు..?



( మొదటి పేజీ తరువాయి )

హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదంటూ ఆయన విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందన్నారు.

పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ నివేదికలలో హెచ్చరించిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందన్నారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలన్నారు.

# కీ మీటింగ్

- నేడు ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ
- 25 మందికి సమాచారం
- ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత రాజకీయాలపై చర్చ
- పార్టీ కమిటీలపైనా చర్చించే అవకాశం



**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** గులాబీ అధినేత కేసీఆర్ ఇవాళ ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ముఖ్య నేతలతో భేటీ అవుతున్నారు. ఇప్పటికే పార్టీకి చెందిన సుమారు 25 మంది సీనియర్ నేతలకు సమాచారం అందించారు. కేటీఆర్, కవిత, హరీష్ రావుతో పాటు కొంతమంది మాజీ మంత్రులు, మాజీ ఎంపీలను ఆహ్వానించారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ నెల 10వ తేదీ నామినేషన్లకు గడువు ఉండటంతో ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎంపిక చేసి నామినేషన్ తేదీని నిర్ణయించనున్నట్లు తెలిసింది. అదే విధంగా రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలు, బీజేపీ, కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలు, టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్‌లో పార్టీ ప్లీనరీ, పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం, అందుకు కమిటీలపై చర్చించబోతున్నట్లు సమాచారం. కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారు, ఎవరిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిస్తారనే అంశాలపై తీవ్ర చర్చ జరుగుతున్నది.

# గాలి మాటలకు సమాధానం చెప్పాలా?

- ప్రచారంలో నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడు
- ఆ విమర్శలకు ప్రజలే సరైన జవాబిచ్చారు
- సీఎం వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మాటలకు తాను సమాధానం చెప్పాలా అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తిగా ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారని, తాను సమాధానం ఇవ్వాల్సిన అవసరం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. బేగంపేటలోని ఓ హోటల్ వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తనపై ఇష్టారాజ్యంగా మాట్లాడారని ఫైరయ్యారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌కు, వారి పాలనకు చెంపపెట్టులాంటిదని, తనపై ఆరోపణలకు ప్రజలే సరైన జవాబిచ్చారన్నారు. ఇదిలాఉండగా నాంపల్లి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవాల్లో గెలుపొందిన అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డితో కలిసి కిషన్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయం తెలంగాణ సమాజానికి అంకితమన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉంటామంటున్న కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టారన్నారు. తమ సంస్థాగత ఎన్నికలు కూడా పూర్తి కావొచ్చాయని, రానున్న రెండు నెలల్లో అన్ని కమిటీలు పూర్తి చేసుకుని, రాష్ట్రంలో పూర్తి బలోపేతం దిశగా పనిచేస్తామని తెలిపారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వాన్ని ప్రజల తరపున అడుగడుగునా ప్రశ్నిస్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ నినాదంతో ముందుకు వెళ్తామని వివరించారు. రెఫరెండం అని ఎవరన్నారో వాళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలని చురకలంటించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పొత్తుతో పనిచేశాయని, తాము ఎప్పుడూ ఎవరినీ కలవలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోనూ ఓడించి తీరుతామని, రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని నొక్కి చెప్పారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో పార్టీ బలోపేతం చేయడమే తమ నెక్స్ట్ టార్గెట్ అని కేంద్రమంత్రి వివరించారు.

# రేవంత్‌ది తెలంగాణ రైజింగ్ కాదు.. ఫాలింగ్

- ప్రజల కొనుగోలు శక్తిలో క్షీణత
- రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం కూడా నేలచూపులే చూస్తోంది
- కాంగ్రెస్‌పై హరీష్ సెటైర్లు

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** తమది తెలంగాణ రైజింగ్ అని చెప్పుకుంటున్న రేవంత్.. వారి పాలనలో ఏ అంశంలో తెలంగాణ రైజ్ అయిందో కూడా కాస్తంత వివరించాలంటూ మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజల కష్టాలు, సమస్యలు, అప్పులు మాత్రమే పెరిగాయిన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది తెలంగాణ రైజింగ్ కాదని తెలంగాణ ఫాలింగ్ అంటూ చురకలంటించారు. గత ఆరేళ్లలో ఫిబ్రవరి నెల జీఎస్టీ కలెక్షన్ల వృద్ధి రేటు (2021 కరోనా సంవత్సరం మినహా) ఎప్పుడూ 6% కంటే ఎక్కువే నమోదు అయింది. రేవంత్ పాలన.. కరోనా సమయాన్ని తలపిస్తోంది. అందుకు ఈ ఏడాది నమోదైనా ఒక శాతం జీఎస్టీ కలెక్షన్లే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని అన్నారు. హైడ్రా, మూసీ వంటి తలా తోక లేని నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్ల ఆగస్టు 2024 తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2024 ఏప్రిల్ - నవంబర్, 2023 ఏప్రిల్ - నవంబర్ మధ్య కాలంలో వాహన విక్రయాలు పోల్చితే 0.8 % నమోదు అయ్యినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.






# వర్గీకరణకు జై

( మొదటి పేజీ తరువాయి )

ఆస్కారం లేకుండా చట్టబద్ధత కల్పించే దిశగా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ముసాయిదా బిల్లులోని అంశాలపైనా మంత్రులంతా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. అన్ని పార్టీల సభ్యుల అభిప్రాయాల అనంతరం చట్టం రూపొందనున్నది. ఎస్సీ వర్గీకరణను అమలుచేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభించనున్నది.

**వెనకబాటుతనమే ప్రామాణికం**

సుప్రీంకోర్టు గతేడాది ఆగస్టు 1న తీర్పు వెలువరించిన వెంటనే అసెంబ్లీ వేదికగా ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత నెలలో జరిగిన సమావేశాల్లో స్టేట్‌మెంట్‌ను ప్రవేశపెట్టారు. అన్ని పార్టీల సభ్యులు అభిప్రాయాలను వెల్లడించారు. ఎస్సీ కులాల ఆర్థిక, సామాజిక, విద్య తదితర రంగాల్లోని వెనకబాటుతనాన్ని ప్రామాణికంగా తీసుకుని అన్ని రకాల అవకాశాలను కల్పించేలా కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఆమోదించినట్లు సీఎం తెలిపారు. మంద కృష్ణ మాదిగ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న సీఎం.. మంత్రివర్గ ఉప సంఘంతో చర్చించాలని, జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్‌కు విన్నవించాలని సూచించారు. ఆ మేరకు కమిషన్ గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సీఎం సూచన మేరకు మంద కృష్ణ సమావేశమై తన అభిప్రాయాలను వెల్లడించారు.

**30 ఏండ్ల తర్వాత మళ్లీ అమల్లోకి**

ఎస్సీ వర్గీకరణ కోసం 1994లో మొదలైన ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకున్న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జస్టిస్ రామచంద్రరాజు నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసి వర్గీకరణపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని 1997లో ఆదేశించారు. మూడేండ్ల కసరత్తు తర్వాత నివేదికను పరిశీలించిన అప్పటి ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉత్తర్వుల ద్వారా 2000వ సంవత్సరంలో అమల్లోకి తెచ్చింది. దాదాపు నాలుగేండ్లపాటు అమలైన వర్గీకరణ విధానం సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై వెలువడిన తీర్పుతో అర్ధంతరంగా ఆగిపోయింది. అప్పటి నుంచీ న్యాయస్థానాల వేదికగా లీగల్ ఫైట్ జరుగుతున్నది. ఎట్టకేలకు గతేడాది ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్రాలకే అధికారాలను కట్టబెడుతూ స్పష్టత వెలువడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ఏడు నెలల వ్యవధిలోనే చట్టరూపం దాల్చేందుకు మార్గం సుగమమైంది.

**తొలి రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం అమల్లోకి తెస్తున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభించనున్నది. చంద్రబాబు హయాంలో నాలుగేండ్ల పాటు అమలైన వర్గీకరణలో నాలుగు గ్రూపులు ఉండగా ఇప్పుడు జస్టిస్ షమీమ్ అఖ్తర్ నేతృత్వంలోని కమిషన్ మూడు గ్రూపులుగా వర్గీకరించింది. దీంతో తెలంగాణలో మూడు గ్రూపుల విధానమే అమల్లోకి రానున్నది. మంద కృష్ణ మాదిగ సహా పలు కుల సంఘాల ప్రతినిధులు నాలుగు గ్రూపుల ప్రతిపాదనలు తెచ్చినప్పటికీ కమిషన్ మాత్రం నిశిత పరిశీలన, అధ్యయనం అనంతరం మూడు గ్రూపులతోనే సమన్యాయం అందించవచ్చని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీన్ని యథాతథంగా ఆమోదించిన రాష్ట్ర మంత్రివర్గం దీని వెలుగులోనే ముసాయిదా బిల్లుపైనా సమావేశంలో చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చింది. ఇక అసెంబ్లీ వేదికగా చట్టంగా మారడమే తరువాయి.



**బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే ముందుగానే**

ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం, బీజేపీ సహా చాలా పార్టీలు అనుకూలంగా స్పందించినా అమల్లోకి తెచ్చిన ఖ్యాతిని రాష్ట్రంలోని కాంగ్రెస్ సొంతం చేసుకోనున్నది. బీజేపీ పాలిత రాష్ట్రాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎక్కడా వర్గీకరణ విధానం ఒక చట్టంగా అమల్లోకి రాలేదు. మాదిగలు, ఉప కులాలకు సామాజిక న్యాయం లభించాలని జరిగిన ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడిగా కృష్ణ మాదిగకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. బీజేపీతో మంద కృష్ణ సన్నిహితంగా ఉంటున్నారని, రేవంత్‌రెడ్డి సర్కార్ మీద తెచ్చిన ఒత్తిడిని బీజేపీ పాలిత రాష్ట్రాలపై తేగలరా? అనే డిమాండ్లూ తెరపైకి వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇకపైన మంద కృష్ణ మాదిగ లాంటివారు విమర్శలు చేసే అవకాశం లేకుండా పోయింది. బీజేపీ కంటే ఎక్కువ చొరవ తీసుకున్న ముఖ్యమంత్రిగా రేవంత్‌కు ప్రత్యేక గుర్తింపు లభించినట్లయింది.

# 14 నెలల పాలనపై జనం ఏమనుకుంటున్నారు?

- గ్రౌండ్ రియాలిటీపై హైకమాండ్ స్పెషల్ ఫోకస్
- పదవులు ఎవరికిద్దాం.. పార్టీ పరిస్థితి ఏమిటి?
- ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం స్క్రీనింగ్
- 48 మంది నేతలతో వన్ టు వన్ మీటింగ్
- నాలుగురోజుల్లో మీనాక్షికి రిపోర్ట్ అందజేత



**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** 14 నెలల ప్రభుత్వ పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారు? క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంది? పార్టీలో కష్టపడుతున్న కార్యకర్తలు, నేతలకు తగిన గుర్తింపు దక్కుతున్నదా? పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఏం చేయాలి? ఏఐసీసీ నుంచి ఎటువంటి తోడ్పాటు అందాలి? తదితర విషయాలపై హైకమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథన్ ఇప్పటికే కొందరు నేతల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఒక్కో కార్యదర్శి 24 మంది చొప్పున వన్ టు వన్ విధానంలో వివరాలు రాబట్టారు. అన్ని జిల్లాలను కవర్ చేస్తూ నేతలను గాంధీభవన్‌కు రప్పించారు. ఇందులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీలతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే నేతలు కూడా ఉన్నారు. స్వయంగా ఏఐసీసీ ఈ నేతలను ఎంపిక చేసుకున్నదని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. దాదాపు ఒక్కొక్క నేతకు 5 నుంచి పది నిమిషాల వరకు సమయం ఇచ్చారు. సంపూర్ణ వివరాలను సేకరించారు. ఈ ఇద్దరు కార్యదర్శులు సేకరించిన వివరాలను ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్‌లకు వివరించారు. ఆమె మరో నాలుగు రోజుల్లో మళ్లీ తిరిగి హైదరాబాద్ కు రానున్నారు. ఆ తర్వాత ఆమె ఆధ్వర్యంలో ఈ వివరాలను సమగ్రమైన రిపోర్టు రూపంలో తయారు చేయనున్నారు. ఆ తర్వాత అధిష్ఠానానికి ఈ నివేదికను అందజేయనున్నారు. ఈ రిపోర్టు ప్రకారమే పార్టీ తన యాక్షన్ ప్లాన్ ను ప్రిపేర్ చేయనున్నది.

**పదవుల భర్తీ కోసం కసరత్త**

త్వరలో ఎమ్మెల్సీ స్థానాలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీలు, స్టేట్ నుంచి జిల్లా స్థాయిల్లో ప్రభుత్వంతోపాటు పార్టీలోని పదవుల భర్తీ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఏఐసీసీ నేతలు వరుసగా రివ్యూలు పెడుతూ పార్టీనేతల అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పెద్దపల్లి, మెదక్, మల్కాజ్ గిరి, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలతో పార్టీ బలోపేతం, పదవుల భర్తీపై చర్చ నిర్వహించారు. కార్పొరేషన్ చైర్మన్లతో నూ రివ్యూలు పెట్టి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. గురువారం గ్రౌండ్ నేతల నుంచి కూడా ఒపీనియన్లు సేకరించారు. కొత్త ఏఐసీసీ చీఫ్ ఆదేశాలతోనే ఇవన్నీ నిర్వహిస్తున్నామని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

**పలు నియోజకవర్గాలపై ఫిర్యాదులు**

గురువారం గాంధీభవన్‌లో జరిగిన వన్ టు వన్ మీటింగ్‌లో పలు నియోజకవర్గాలపై ఫిర్యాదులు అందినట్టు సమాచారం. పాలకుర్తితో పాటు మరి కొన్ని నియోజకవర్గాలపై ఫిర్యాదులు వచ్చినట్టు తెలిసింది. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని సరిత తిరుపతయ్య ఏఐసీసీ కార్యదర్శికి చెప్పారు. తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. తనకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ కోరారు. పార్టీ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తే మీరు పనిచేస్తారా? అంటూ ఆయా లీడర్ల నుంచి ఏఐసీసీ కార్యదర్శులు అభిప్రాయాలు సేకరించారు.

# నైతిక విజయం నాదే !


- ఓటమి బాధ్యతను పెంచింది
- కరీంనగర్ కాంగ్రెస్‌లో నాయకత్వ లోపం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం తనదేనని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాను టెక్నికల్ గా మాత్రమే ఓడిపోయానని చెప్పుకొచ్చారు. గురువారం ఆయన కరీంనగర్ ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా మరింత చురుకుగా పని చేస్తానన్నారు. అధిష్ఠానం ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని వెల్లడించారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని అభిప్రాయ పడ్డారు. చెల్లుబాటు కానీ 28,686 ఓట్లు తన ఓటమికి కారణమని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రచారాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలకు సంబంధించి తన కార్యాచరణ కొనసాగుతుందని చెప్పారు. చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని.. 50 శాతం ఓట్లు సాధించకపోయినా విజేతను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి భారీ షాక్

- భూసేకరణపై స్టే ఇచ్చిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 7కు వాయిదా



**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్‌ను గురువారం న్యాయస్థానం రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి, రోటిబండతండా, పులిచర్లకుంట తండా పరిధిలో సుమారు 1358.37 ఎకరాలను సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే లగచర్ల రైతుల పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ఈ క్రమంలోనే మళ్లీ ఇండస్ట్రీయల్ కారిడార్ పేరిట హకీంపేటలో భూసేకరణ చేయడానికి సిద్ధమైన నేపథ్యంలో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం భూసేకరణ ప్రక్రియకు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తదుపరి విచారణను వచ్చే నెల 7కు వాయిదా వేసింది.

# ఎస్ఎల్‌బీసీకి చేరుకున్న క్యాడవర్ డాగ్స్

## కేరళ నుంచి వచ్చిన జాగిలాలు

## ఎయిర్ ఫోర్స్ చాపర్స్‌లో తరలింపు

## కీలకంగా మారనున్న జాగిలాల పాత్ర

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద నేపథ్యంలో జరుగుతున్న సహాయక చర్యల్లోకి కేరళ జాగిలాలు కూడా చేరాయి. మృతదేహాలను గుర్తించడం కోసం రెస్క్యూ బృందాలు కేరళ నుంచి క్యాడవర్ డాగ్‌స్‌ను తీసుకొచ్చాయి. ఎయిర్ ఫోర్స్‌కు చెందిన హెలికాప్టర్లలో ఈ జాగిలాలను ఎస్ఎల్‌బీసీ దగ్గరకు చేర్చాయి. వీటిని రెస్క్యూ టీమ్స్ టన్నెల్‌లోకి తీసుకెళ్లాయి. మృతదేహం ప్రధాన ఆధారంగా మారిన నేరాలను పరిష్కరించడానికి భద్రతా బలగాలు ఈ క్యాడవర్ డాగ్‌స్‌ను వినియోగిస్తాయి. వీటినే ఇప్పుడు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్స్‌లో వినియోగిస్తున్నారు. ఈ డాగ్స్ ద్వారా బురదలో చిక్కుకున్న వారి మృతదేహాలను గుర్తించాలని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఐఐటీ నిపుణుల బృందంతో పాటు సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా టన్నెల్‌లోకి వెళ్లాయి. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్.. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. సహాయక బృందాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. క్యాడవర్ డాగ్‌స్‌తో పాటు రెస్క్యూ ఆపరేషన్‌లో రోబోలు కూడా పాల్గొన్నాయి.

# యూనివర్సిటీలో నిరసనలు.. మంత్రిపై కేసు

**నేషనల్ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో కొన్ని రోజులుగా నిరసన జ్వాలలు రగులుతున్నాయి. ఇటీవల ఇవి తీవ్రతరం కావడంతో వీటిలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. ఈ క్రమంలో నిరసనలకు సంబంధించి రాష్ట్ర విద్యావాఖ మంత్రి బ్రత్య బసుపై కేసు నమోదైంది. గాయపడిన విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. నిరసనల క్రమంలో విద్యార్థులు గాయపడటంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థులను రక్షించడంలో వర్సిటీ యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు గాయాలు కావడానికి కారకులైన మంత్రి బ్రత్య వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ చేస్తున్నారు. మంత్రి బ్రత్య వెంటనే రాజీనామా చేయాలని.. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ డిమాండ్ చేశాయి. ఈ అంశంపై కొన్ని రోజులుగా విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల మంత్రి కాన్వాయ్‌ను ఎస్ఎఫ్ఐకి చెందిన సీపీఐ(ఎం) విద్యార్థి సంఘం చుట్టుముట్టింది. అదే సమయంలో కాన్వాయ్ ముందుకు కాస్త ముందుకు కదలడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది.



# గ్రామపంచాయతీ కార్మికుల ఐడెంటి కార్డులను పంపిణీ చేసిన ఎంపీడీవో



**వలిగొండ,మార్చి 06(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు,వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున వలిగొండ ఎంపీడీవో జితేందర్ రెడ్డి చేతుల మీదగా కార్మికులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మార్పు రావడంలేదని,వారి సమస్యల పరిక్షించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. సిఐటియు పోరాట ఫలితంగా కార్మికుల యొక్క కార్డు సాధించుకోవడం జరిగిందన్నారు.వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో చేతుల మీదుగా ఐడెంటి కార్డు పంపిణీ చేసుకోవడం శుభ పరిమాణం అని అన్నారు. మార్చి 7న జరిగే ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు,మరియు ఎడవల్లి ఎల్లమయ్య, కొండ నరసింహ గంగారపు సురేందర్,పోలెపాక లలిత,ఎల్లంకి స్వామి,ఉక్కుర్తి పుష్ప పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 14న అఖిలపక్ష కార్మిక సంఘాలు మహాధర్నా

**విశాఖ,జగదాంబ,మార్చి 06(ప్రజాక్షేత్రం):**




స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని,సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14 న అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు,అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు తెలిపారు.గురువారం జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ తాత్కాలిక ఉపశమనం మాత్రమే అన్నారు.శాశ్వత పరిష్కారం కావాలంటే సొంత గనులు కేటాయించాలని లేదా సెయిల్ లో విలీనం చేయాలన్నారు. ఈసరికి తొలగించిన సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు.స్టీల్ ప్లాంట్ లోని ఆఫీసర్లకు పర్మనెంట్ ఉద్యోగులకు బకాయి ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలన్నారు.స్టీల్ ప్లాంట్ క్వార్టర్ల విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు.ఇదే డిమాండ్లతో ఉద్యమాలు నిర్వహిస్తున్న స్టీల్ ప్లాంట్ లోని సిఐటియు యూనియన్ నాయకులు జె.అయోధ్య రామ్ కు ఇచ్చిన షోకాజ్ నోటీసును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 14 న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర జెఎసి పిలుపు ఇచ్చిందన్నారు. అందులో భాగంగా విశాఖలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం 14న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.ముందుగా గాంధీ విగ్రహం వద్ద నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా గురజాడ అప్పారావు జంక్షన్ వరకు నిర్వహించి అక్కడ, మానవహారం నిర్వహిస్తామన్నారు.అదే రోజున నగరంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.ఎం.కుమార్ మంగళం, సిఎఫ్ టియుఐ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి,ఎఐసిటియు జిల్లా కార్యదర్శి దేవా,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.జె నాయుడు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో గుర్తింపు లేని మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్**



**శంకర్ పల్లి మార్చి 05(ప్రజాక్షేత్రం):**పట్టణ కేంద్రంలో 202425 విద్యా సంవత్సరానికి అనుమతులు లేకుండా నడుస్తున్న ఈ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని విద్యాసంస్థలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ఇలాంటి విద్యాసంస్థలు నడవడం వెనుక విద్యాశాఖ అధికారుల హస్తం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు లేని విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించరాదని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే అనేక ఇబ్బందుల పాలు అవుతారని కాబట్టి గుర్తింపు లేని విద్యాసంస్థలలో తమ పిల్లలను అడ్మిషన్ చేయరాదని తల్లిదండ్రులను కోరారు అదేవిధంగా శంకర్ పల్లి పట్టణంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో బిల్లింగ్ లకు ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్స్ లేరు పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేవు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలో కూడా లేవు కాబట్టి వెంటనే మాస్టర్ మైండ్ శ్రీ చైతన్య యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చర్ల గార్లపాడు లో అనాధలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన జర్నలిస్ట్ ఐజ ఎం.మునిస్వామి

**చర్ల గార్లపాడు,మార్చి 06(ప్రజాక్షేత్రం):**



జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండల పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామంలో కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు భారతి గుండె నొప్పితో మరణించిన విషయం తెలిసిందే,భార్య మృతిని ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేక భర్త వీరేష్ క్రిమిసంహారక మందును సేవించి భౌతికంగా దూరమైన సంఘటన అందరికీ తెలిసిన విషయమే.ఇద్దరూ తల్లిదండ్రులు భౌతికంగా దూరం అవ్వడంతో అనాధలుగా మిగిలిన కుమారులు కుమార్తె నంద కిషోర్,గణేష్,వైష్ణవి జీవితాలు అంధకారంలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న అయిజ పట్టణం కు చెందిన జర్నలిస్టు మునిస్వామి గురువారం చర్ల గార్లపాడు గ్రామానికి చేరుకొని తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన నందకిషోర్ నివాసంకు జర్నలిస్ట్ మునిస్వామి చేరుకొని నందకిషోర్ కు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.భవిష్యత్తులో కూడా ఆ యొక్క కుటుంబానికి అండగా ఉంటామని అనాధలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఎం.మునిస్వామి మాట్లాడుతూ అనాధలుగా మిగిలిన నందకిషోర్,గణేష్,వైష్ణవి జీవితాలు,కుటుంబ నేపథ్యం,చూస్తుంటే ఎవరికైనా కంటతడి పెట్టిస్తుందని అన్నారు.మేం చేసిన ఈ చిన్ని సహాయం కుటుంబానికి భరోసా కాకపోయిన కొంతైనా వీరికి ఆసరగా ఉంటుందనే సంకల్పంతో ,వీరికి భరోసా,మనోధైర్యం ఇచ్చిన వాళ్ళమవుతామని అన్నారు. ఇకపై కూడా మానవతవాదులు ఈ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మునిస్వామి,న్యూస్ రిపోర్టర్ బిజ్వారం ఎస్.తిరుమలేష్, నందకిషోర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్



**వలిగొండ,మార్చ్ 06(ప్రజాక్షేత్రం):** కోట్లాదిమంది తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు, ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో సకలజనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో,ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయంపై నిరసనగా ఈ నెల 10న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్ ర్యాలీని,అమరవీరులను గుర్తు చేసుకుంటూ గన్ పార్క్ వరకు ర్యాలీని విజయవంతం చేయాలని టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ అని అన్నారు.తెలంగాణ గడ్డలో అన్యాలను అక్రమాలను సహించరని అన్నారు. 1969లో తొలి తెలంగాణ ఉద్యమ అమరాన నిరాహార దీక్షతో ప్రారంభమైందని అన్నారు.జరిగిన ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు బలయ్యారని,మలిదశ ఉద్యమంలో 200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం,కేసీఆర్ చేసిన తప్పులు తాము చేయమని తన మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను,సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.జై తెలంగాణ అంటూ అమరుల వీరుల స్ఫూర్తితో మరోసారి,ఈ నెల మార్చి 10న మిలియన్ మార్చ్ ప్రశాంతంగా ర్యాలీని నిర్వహిస్తామన్నారు.

# వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు



**ఎర్రవల్లి,మార్చి 06(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకకు జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కరీం,నరేష్,శంకర్, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం




**విశాఖపట్నం,మార్చి 6(ప్రజాక్షేత్రం):**కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నా తోడల్లుడు వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి**

దగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమాధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని (నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్రవేర్పాటువాదం, ప్రపంచతత్వంనాయకత్వం, ప్రపంచ దేశాలుపాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు**

'1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.' అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

**ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేను**

ఆర్థిక సంస్కరణలు 1991లో వచ్చాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. గతంలో అమెరికా బెస్ట్ అనేవారు... ఇప్పుడు ఇండియన్స్ బెస్ట్ అంటున్నారు. అందులో తెలుగువారు అగ్రభాగాన ఉన్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడి...

# అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన




**విశాఖ,చిన్నముషిడి వాడ, మార్చి 06(ప్రజాక్షేత్రం):**జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ మెయిన్ రోడ్డు నందు జీవీఎంసీ నిధులు సుమారుగా 11 లక్షలు రూపాయలతో నూతనంగా జరుగుతున్న సీసీ డ్రైనేజీ,రోడ్డు పనులు పరిశీలించిన బిజెపినేత,జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు,కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత పాటించి పనులు వేగవంతం చేయాలని,వాటరింగ్ తప్పనిసరి అని కాంట్రాక్టర్కు సూచించారు.కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర, మరియు కూటమి నాయకులు పి.గోపాల్,కంచిబోయిన వెంకట సంతోష్,భాగ్యలక్ష్మి,రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఎంపీ తేజస్వి సూర్య

## ప్రముఖ గాయని శివశ్రీ స్కంధతో ఘనంగా పరిణయం

**నేషనల్ బ్యూరో, మార్చి 6(ప్రజాక్షేత్రం) :** దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారయ్యారు. చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. బెంగళూరులో జరిగిన తేజస్వీ సూర్య వివాహానికి కేంద్రమంత్రులు అర్జున్ రామ్ మేఘవాల్, వి. సోమన్న, భాజపా నేతలు అన్నామలై, అమిత్ మాలవీయ, బీవై విజయేంద్ర తదితరులు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ ఫొటోలను భాజపా నేతలు తమ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. శివశ్రీ.. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కళాశాలలో సంస్కృతంలో ఎంఏ పూర్తి చేశారు. 'పొన్నియిన్ సెల్వన్'తో నేపథ్య గాయనిగా గుర్తింపు సాధించారు. ఇక, బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తేజస్వీ సూర్య రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడిగానూ వ్యవహరిస్తున్నారు.



# ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని వణికిస్తున్న అంతుచిక్కని వ్యాధి

## ఒకే నెలలో 13 మంది మృత్యువాత

**నేషనల్ బ్యూరో, మార్చి 6(ప్రజాక్షేత్రం):** గుర్తుతెలియని వ్యాధితో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించినట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్యసేవలు అందిస్తోంది. బాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ మిస్టరీ వ్యాధి వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ''వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికి గల కారణాలను పరిశీలిస్తున్నాం'' అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం.. వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామస్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్‌కు గురై, అనారోగ్యానికి పాలవుతున్నారని తెలిపారు.

# మార్చ్ 11న చేవెళ్ల కు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ రాక

ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి

మంత్రి వర్గంలో మాదిగలకు 2 స్థానాలు కేటాయించాలి

రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శనను విజయవంతం చెయ్యండి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్స్ మద్దిలేటి మాదిగ, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ



**చేవెళ్ల మార్చి 06(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని గురువారం చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్స్ మద్దిలేటి మాదిగ, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసరం శంకర్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కడిగాళ్ల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ మీద నియమిత లైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు. వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు. గ్రూప్ 1 లో ఉన్న మన్నె, పంబాల కులాలను గ్రూప్ 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు.అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు. కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను, హేతుబద్ధతను పాటించలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని తెలియజేస్తున్నాం అదే విదంగా ఈ నెల 11 న చేవెళ్లలో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలనీ విజ్ఞాప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రాజు, ఊరేళ్ళ అధ్యక్షులు గంగారం నరేష్, దమర్గిద్ద అధ్యక్షులు చందు, ఘనపూర్ అధ్యక్షులు ఇదులపల్లి రాములు,ఎంకెపల్లి అధ్యక్షులు మాదిగ ప్రసాద్, గుండాల అధ్యక్షులు మల్లేష్, కందడ అధ్యక్షులు గురిగాళ్ల మహేందర్, అల్లవాడ అధ్యక్షులు శివంగాళ్ల విజయ్ కుమార్,అనంత రాములు, బొర్ర రమేష్, చేవెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సమాజం తరుపున ఎండి నజీర్ కు

## ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వాలి



**విశాఖపట్నం,మార్చి 6(ప్రజాక్షేత్రం):** ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు కలిపి 5 జిల్లాలో సుమారు 6 లక్షల మంది ముస్లిమ్స్ ఉన్నారని వారందకీ న్యాయం చేసేందుకు గాను ఎమ్మెల్సి గా అవకాశాన్ని విశాఖపట్నం కు చెందిన ఎండి నజీర్ కు ఇవ్వాలని ఉత్తరాంధ్ర సంబంధించిన మజీద్ కమిటీ ప్రెసిడెంట్లు జనరల్ సెక్రటరీలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి విన్నవించుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో సంబంధించిన అన్ని మసీదు ప్రెసిడెంట్లు జనరల్ సెక్రటరీలు చంద్రబాబు తో మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తున్నాయి ,వెళ్తున్నాయి కానీ ఎవరు ముస్లింలకు ప్రత్యేక స్థానం ఇవ్వడం లేదని,ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎండి నజీర్ కు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చి ముస్లింల ఆకాంక్షను తీర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి తెలియజేస్తూ దీర్ఘ దృష్టితో ఆలోచించి ముస్లిం మైనారిటీలకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో మునీర్, రజాక్, అబ్దుల్ చిన్న రెహమాన్, అనీఫ్, జఫరుల్లా, షేక్ రేమతుల్లా, మహమ్మద్ గౌస్, షేక్ బాబ్జి, షేక్ కాలేషా, అబ్దుల్ బాషా, ఎస్కే రఫీ, యాసీన్, హిమైతుల్లా, నాగూర్ మీరా చోటా భాయ్,మరియు ఉత్తరాంధ్ర ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక



**వలిగొండ,మార్చి 06(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పూర్ గ్రామానికి చెందిన శ్రీమతి దేశగోని లక్ష్మమ్మ ,మరియు కిష్టయ్య, దేశ గొని స్వాతి వివాహ వేడుకల్లో సుంకిశాల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత 10,000 పదివేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలి:సిపిఐ( ఎం)

ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



**చండూరు,మార్చి 06(ప్రజాక్షేత్రం):** నేర్మట నుండి బంగారిగడ్డ లింకు రోడ్డుకు బీటి రోడ్డు వేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయఅన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల కోసంనిరంతరం పోరాడేదే సిపిఎం జెండానే అని ఆయన అన్నారు.నేర్మట నుండి లెంకలపల్లి, శేరిగూడెం, పుల్లెంల ఈ గ్రామాల లింకు రోడ్లకు బీటి రోడ్డు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.సర్వేలో ఇంటి జాగా లేనటువంటి, పేదలు ఇల్లు లేనటువంటికుటుంబాలు, రేషన్ కార్డు లేనటువంటి కుటుంబాలు చాలామంది ఉన్నారనిఅనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు.సుమారు 10 సంవత్సరాల నుండి ఇండ్ల స్థలాలు ఉండి ఇల్లులేక,రేషన్ కార్డులు పెన్షన్లు లేక ఎంతోమంది పేద ప్రజలు ప్రభుత్వంపై ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.ఓకే చిన్న ఇంటిలోరెండు కుటుంబాలు బతుకుతున్నటువంటిపరిస్థితి ఉందని,రైతు రుణమాఫీ రాక కూలీలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాగా ఎంతోమంది పేద ప్రజలు తమ ఆవేదనను సిపిఎం నాయకులకువెలిబుచ్చారని అన్నారు.ప్రజా సమస్యలపై అనేక గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసంరాష్ట్ర ప్రభుత్వంఇచ్చిన హామీలనుఅమలు చేయలేకపరిష్కారం చూపకపోగా రకరకాల కారణాలతో వాయిదా వేస్తూ పోతా ఉన్నది అందుకే సిపిఎం ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. కమ్యూనిస్టుగా ఉన్న భగత్ సింగ్ ను మతోన్మాద పార్టీలు తమ నాయకుడిగా చెప్పుకుని చరిత్రను వక్రీకరిస్తున్నారనివిమర్శించారు. ఈనెల 23నవాడవాడనాగ్రామ గ్రామానభగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ చరిత్రను యువకులకు వివరించి చైతన్య పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి,సిపిఎం నాయకులుఈరటి వెంకటయ్య,ఎస్కే జహంగీర్, వెంకన్న,యాదయ్య, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు కూడా మద్యం దుకాణాలు కేటాయించాలి.. వాబ.యోగి రాష్ట్ర ఉపాధ్యక్షులు.



**సారవకోట,మార్చి 6(ప్రజాక్షేత్రం):** గురువారం తన కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మికులకు సొండి కులస్తులకు మద్యం షాపులు కేటాయించిన మాదిరిగానే గిరిజనులకు కూడా మద్యం షాపులో కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నేటి కూడా ఎక్స్ చేంజ్ అధికారులు గిరిజన గ్రామాల్లో గిరిజనులు నాటుసారా అమ్ముతున్నారనే నెపంతో గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించి గిరిజనులకు భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎక్స్ చేంజ్ పోలీసులు,ఈ తప్పుడు కేసులు వల్ల గిరిజనుడు సమాజంలో తిరగలేక అవమానంతో చాలామంది గిరిజనులు పొట్ట చేత పట్టుకొని వలసలు వెళుతున్నారు. ఏదైతే ఈ ప్రభుత్వం గీత కార్మికులకు, సొండి కులస్తులకు ఏ విధముగా మద్యం షాపులు మంజూరు చేసిందో అదే విధముగా గిరిజనులకు కూడా మద్యం షాపులు కేటాయించే వాళ్ళకు జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్తు సభ్యులు, జన్ని.దాలయ్య, బాలకృష్ణ, కృష్ణారావు,నాగేశ్వరరావు,పాల్గొన్నరు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ,మార్చి 06(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని,మొగిలిపాక గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, భీమనబోయిన బిక్షపతి సుజాత గారి కుమారుడు,పరుశు రాం యాదవ్,వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే బోనగిరి పైల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి మొగుళ్ల,శ్రీనివాస్ ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండారి ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో 'చరిత్ర' విద్యార్థులు

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపిక

గిరిజన సంప్రదాయ వాయిద్యాలపై పరిశోధన

అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది




**బెల్లంపల్లి మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులకు హైదరాబాదులో నిర్వహించిన జిజ్ఞాస పోటీలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ వెల్లడించారు.

**గిరిజన వాయిద్యాలపై విద్యార్థుల పరిశోధన**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిజ్ఞాస కోఆర్డినేటర్ మరియు చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ నర్రా ఏకాంబరం పర్యవేక్షణలో బిఎ ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని "గిరిజన సంప్రదాయ వాయిద్యాలువిశిష్టత" అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకుగాను జిల్లాలోని పలు గిరిజన ప్రాంతాలకు వెళ్లి ఆయా వాయిద్యాలను పరిశీలించి వాటి తయారీ విధానం మరియు పని విధానం గురించి తెలుసుకున్నారు. ఈ వివరాలన్నింటినీ పొందుపరిచి పరిశోధన ప్రాజెక్టును కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కు రాష్ట్రస్థాయి పోటీల ఎంట్రీ కి గాను పంపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ పరిశోధన అంశం ఎంపిక అవడంతో ఈనెల 5వ తేదీన పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులు కే మౌనిక, డి వెంకటలక్ష్మి, జి అభినయ, కే దీపిక, ఎండి ఫౌజియా, ఎం అర్చన లు హైదరాబాదులోని రూసా భవనంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు తరలి వెళ్లారు. అక్కడ రాష్ట్రస్థాయి పర్యవేక్షకుల సమక్షంలో తాము చేసిన పరిశోధన గురించి వివరించారు. ఈ సందర్భంగా వారి ప్రశంశలను అందుకున్నారు.

**సర్వత్రా అభినందనలు**

ఇంతటి ఘనతను సాధించిన పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం మరియు విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ విషయం తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి సి అంజిరెడ్డి గెలుపు విజయోత్సవ సంబరాలు

భవిష్యత్తులో తెలంగాణ బిజెపి అడ్డ

మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**కొండాపూర్ మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సి అంజిరెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా కొండాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు మాల్కాపూర్ చింతల్ చౌరస్తా లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్ లో తెలంగాణ రాష్టం బిజెపిదే అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, గొల్ల మల్లేశం, గొల్ల సత్యమ్మ ఎల్లన్న, ఆకుల సాయికుమార్, జోగి రెడ్డి, రాజు గౌడ్, వేమారెడ్డి, విష్ణువర్ధన్ మల్లేశం, శివ కుమార్, శంకర్, మల్కపుర్ వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన పద్మశాలి సంఘం సభ్యులు



9న జరిగే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

**నాంపల్లి,మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఈనెల 9న హైదరాబాద్లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించబోయే 17 వ అఖిల భారత పద్మశాలి మహాసభ & 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభల నాంపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట రఘునందన్,గోలి కృష్ణ,సంఘం గణేష్,గుర్రం శ్రీరాములు,బరతయ్య,వెంకటేశ్వర్లు,గణేష్,కిరణ్,రుద్ర వెంకటేశ్వర్లు,పాపయ్య,విజయ్,అనిల్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన శ్రీ జ్యోతి భీమ్ భరత్



**శంకర్ పల్లి మార్చి 06(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని గురువారం నగరంలోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతిభీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ శ్రేణులను కలుపుకొని పోవాలని వేం నరేందర్ రెడ్డి సూచించినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో యూత్ లీడర్ వెంకటేష్ ఉన్నారు.



## అక్రమ సంబంధం నేపథ్యంలో వ్యక్తిని చంపిన గ్రామస్తులు


**దమ్మపేట మార్చి 06(ప్రజాక్షేత్రం):** దమ్మపేట మండలం, పట్వారి గూడెం గ్రామానికి చెందిన సున్నం శివ అనే వ్యక్తి ఆర్లపెంట దగ్గర ఉన్న గండి ముత్యాలమ్మ తల్లి దగ్గర ఆటో యూనియన్ భోజనానికి వెళ్లి పక్కనే ఉన్న ఆర్లపెంట గ్రామంలో ఒక మహిళతో వివాహేతర సంబంధం ఉన్న సందేహంతో గ్రామస్తులు సున్నం శివాను తీవ్రంగా కొట్టి గాయపరిచి.. పక్కనే ఉన్న లంకల పల్లి గ్రామ శివారులో పడవేశారు.. బాధితున్ని పట్వారి గూడెం తీసుకురాగా అక్కడినుంచి అంబులెన్స్ లో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.. ఈ ఘటనంతో పట్వారి గూడెంలో విషాదఛాయలు అంటుకున్నాయి.. నేరస్తుల్ని కఠినంగా శిక్షించాలి అంటూ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కోరుకుంటున్నారు.. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని

**దమ్మపేట మార్చ్ 06(ప్రజాక్షేత్రం):** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా రంగారెడ్డి జిల్లా కూకట్పల్లి లో పనిచేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలను బహుకరించారు.



## నామినేటెడ్ పదవులు ఉత్తరాంధ్ర శిష్టకరణాలకు ఇవ్వాలి




**విశాఖపట్నం,మార్చి 6(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు భర్తీ చేస్తున్న నామినేటెడ్ పదవులలో ఉత్తరాంధ్రకు చెందిన శిష్టకరణాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, బెలగాం జయబాబు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక దశపల్ల హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గానికి తాము ఎటువంటి ఎన్నిక నిర్వహించలేదని, ఇటీవల కొంతమంది తమ పేరును ఉపయోగించి ఇతర ప్రాంతాల నుంచి వచ్చి తాము రాష్ట్ర నాయకులమని గుర్తింపు పొందే ప్రయత్నం చేశారని ఉత్తరాంధ్ర వాసులు దీనిని వ్యతిరేకిస్తూ వారి నాయకత్వం సమ్మతించ లేదని అన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలలో దాదాపు మూడున్నర లక్షల మంది శిష్టకరణ కులస్తుల నివసిస్తున్నారని వీరు ఆర్థిక, సామాజిక, రాజకీయ వెనుకబాటు తనంతో ఉన్నారని వీరికి తక్షణం కార్పొరేషన్ కేటాయించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ 30 మందితో ఎన్నికయి రాష్ట్ర అధ్యక్షుడిగా పేరు పెట్టుకున్న నేతలకు ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. తమ ఉత్తరాంధ్ర బీజమైన వ్యక్తులను ప్రభుత్వాలు గుర్తించి అనుగుణంగా పదవులు భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన సంస్థ తమదేనని పునరుద్ఘాటించారు. 1970 దశకం [రిజి నం 63/1979] నుంచి ఈ సంస్థ మనుగడలో ఉందని ఓబీసీ సాధన విషయంలో శక్తి వంచన లేకుండా తాము కృషి చేస్తున్నామని పోలుమొహంతి పేర్కొన్నారు. శిష్టకరణాల బీజం ఉత్తరాంధ్ర, ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి శిష్టకరణకుల సంక్షేమానికి పాటుపడుతున్న వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు ఇచ్చి సేవలు మెరుగుపరచాలని పేర్కొన్నారు. పూర్తిగా కులం పట్ల స్వచ్ఛత లేని వ్యక్తులకు ఈ పోస్టుల కట్టబెట్ట రాదనే విషయాన్ని గమనించాలన్నారు. ఓబీసీ సాధన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తూ తమని ఓబీసీ జాబితాలో చేర్చాలని పార్లమెంటులో తక్షణం బిల్లు ప్రవేశ పెట్టే విధంగా తోడ్పాటున అందించాలని కోరారు. కేంద్ర మంత్రుల దృష్టికి కూడా తమ సమస్యను పలుమార్లు తీసుకువెళ్లామని, తెలుగుదేశం హయాంలో తమను ఓబీసీ జాబితాలో చేర్చి కార్పొరేషన్ ను మంజూరు చేసి నిధులు కేటాయించాలని సూచించారు. వీరితోపాటు విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు , పి వి టి రమణ రావు, బలివాడ హరిబాబు, పావని, సన్ మూర్తి, మంత్రి ఉమా మహేశ్వర రావు, బి ఆర్ఎం పాత్రో, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసి విలేకరుల ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులకు హోమియో మరియు హెల్త్ క్యాంప్

**దమ్మపేట మార్చి 06(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల పరిధిలో గల ఎజెన్సీ ప్రాంతమైన పూసుకుంట గ్రామ పంచాయితీ పరిధిలో గల కట్కూరు, కొత్తపేట గ్రామపాంతాలను కలుపుతూ కమ్యూనిటీ భవనంలో దమ్మపేట మండల జెఏసి విలేకరుల బృందం ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. హోమియో వైద్యులు దీపిక, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు దివాకర్ మరియు వారి బృందం ఈ క్యాంప్ లో పాల్గొని వివిధరకాల విష జ్వరాలకు, వృద్ధాప్య నొప్పులకు , చిన్నారులకు నులిపురుగుల నివారణకు మందులు అవేకాకుండా హోమోయోతీ మందులు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...**

ఎన్నోసార్లు ఇక్కడ హెల్త్ క్యాంప్లు నిర్వహించడం జరిగింది. కానీ ఈ హోమియో మరియు హెల్త్ క్యాంప్ లో మూడు గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారని ఆయన అన్నారు. ఈ హెల్త్ క్యాంప్ దమ్మపేట జెఏసి విలేకరుల బృందం ఆధ్వర్యంలో జరిగినది. సీనియర్ రిపోర్టర్ నవీన్ మరియు సీనియర్ రిపోర్టర్ నూనె సత్యనారాయణ మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంప్ ను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి విలేకరులు సింహాద్రి, సాయికుమార్, పి.రమేష్, జే.నాగరాజు, చిరు, సంతోష్, బుల్లా శ్రీను, నాగేంద్ర, అనిల్, గోపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

**ఖమ్మం ప్రతినిధి మార్చి 06(ప్రజాక్షేత్రం):** ముదిగొండ నుంచి వల్లభ వరకు 5 కిలోమీటర్లు (ముదిగొండ పట్టణ పరిధిలో) ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజ్, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందుకు గాను 28 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆ పనులకు ముదిగొండ మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అజ్గర్ బుల్లెట్ బాబు కొమ్మినేని రమేష్ తహశీల్దార్ సునితా ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సి ఎన్ రెడ్డి



**వలిగొండ,మార్చి 06(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ,ఆరూరు గ్రామానికి చెందిన నల్ల రాములు,అనిత గార్ల కూతురు స్రవంతి గిరిబాబు వివాహము వలిగొండ దేవిశ్రీ గార్డెన్లో జరిగింది, ఈ వివాహానికి ప్రముఖ పరిశ్రమకవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి ఎన్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నల్ల రాములు, సాకలి పెంటయ్య,పందిరి సమ్మయ్య,నూకల స్వామి,జినుకల కుమార్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి,సోషల్ మీడియా కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు,మార్చి 06(ప్రజాక్షేత్రం):** మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో వనం లింగయ్య ముదిరాజ్ కుమార్తె పావణ లక్ష్మణ్ గార్ల వివాహ మహోత్సవానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం,మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు,ఈద శరత్, బాబు,మాజీ ఉపసర్పంచ్ జంగిలి సాంబయ్య,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏరుకొండ శ్రీను,గురుపాదం,మారగోని అంజయ్య,కట్కూరి శంకర్, లింగయ్య,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ మిర్యాల బీరప్ప తల్లి మిర్యాల బక్కమ్మ కు నివాళి

**మునుగోడు,మార్చి 06(ప్రజాక్షేత్రం):** కొరటికల్ గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మిర్యాల బక్కమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. విషయం తెలుసుకున్న వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పూల వేసి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం పోలగోని సైదులు మారగోని అంజయ్య పాల్గొన్నారు.



## జోరుగా మట్టి తోలకం... నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**చివ్వేంల,మార్చి06, (ప్రజాక్షేత్రం):** చివ్వెంల మండల పరిధిలోని రాజ్ తండా కు సమీపంలోని కాచ్ చేరువులో బుధవారం రాత్రి సూర్య నాయక్ తండ శివారులో ఉన్న ఇటుక బట్టీలకు జోరుగా మట్టి తోలకం జరపగా,నేడు ఉదయం అదే చెరువు లో ఒక జెసిబి,20 ట్రాక్టర్లతో మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్లాట్ లలోకి జోరుగా మట్టి తోలకం జరుగుతున్న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు నిమ్మకి నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసే, ఆఫీస్ టైం వరకు స్పందించిన అధికారులు ఆఫీస్ టైం దాటాక సాయంత్రం వేళలో మట్టితోలకు జరుగుతున్న అధికారులు ఎవరూ స్పందించడం లేదు.. దీంతో చెరువులలో మట్టినీ జోరుగా తరలిస్తున్నారు.ఈ మట్టి తోలకానికి మండల స్థాయి అధికారుల అండదండలు పూర్తిగా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



## అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నిర్విరామ సంగీత విభావరి

### ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి




**విశాఖపట్నం,మార్చి 06(ప్రజాక్షేత్రం):** అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నిర్విరామ సంగీత విభావరి ఘనంగా జరిగింది. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుక ఉత్సాహభరితంగా కొనసాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి, కంచర్ల అత్యుతరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సంగీత విభావరిలో ప్రముఖ కళాకారులు, గాయకులు తమ ప్రతిభను ప్రదర్శించి, ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. బాలకృష్ణ సినీ జీవితాన్ని, ఆయన ప్రజాసేవను ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు ఈ వేదిక ద్వారా మాట్లాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్,ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్,కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ శ్రమకు మంచి ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. సంగీత ప్రియులు,నందమూరి అభిమానులు ఈ విభావరిలో ఉత్సాహంగా పాల్గొని, బాలకృష్ణ గారి పాటలను ఆలపించారు. ఈ విజయవంతమైన సంగీత విభావరి మరింత మంది ప్రేక్షకులకు, సంగీత ప్రియులకు స్ఫూర్తిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు






### రెండవరోజు ఇద్దరు స్టూడెంట్స్ గైర్హాజరు. పకడ్బందీగా 144 సెక్షన్ అమలు.

**పెద్దేముల్ మార్చి 7(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి అని పరీక్షల నిర్వహణ అధికారి అన్వర్ వెల్లడించారు.ఏడాది కష్టానికి మంచి ఫలితాన్ని దక్కించుకోవాలని పరితపిస్తూ.. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తరలివచ్చారు. రెండవ రోజు జనరల్ మరియు ఒకేషనల్ కోర్సుకు సంబంధించి మొత్తం 177 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా..175 మంది విద్యార్థులు హాజరై, ఇద్దరు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గైర్హాజరు అయినట్లు పరీక్షల కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ అన్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండవ రోజు పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలలో 4 వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాశారని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసులు 144 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేస్తూ విధులు నిర్వర్తించారని అన్నారు. దీంట్లో భాగంగానే విద్యార్థులు... ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు అని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టంగా 144 సెక్షన్ అమలు చేసి... పకడ్బందీగా విధులు నిర్వర్తించి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించారని పోలీస్ సేవలను కొనియాడారు. విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు.. తదితర వసతులు అన్ని పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేశామని అభివర్ణించారు. ఈ క్రమంలో రెండవ రోజు సిట్టింగ్ స్క్వాడ్ కూడా రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరు కూడా మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా చాలా చక్కగా స్వేచ్ఛగా పరీక్షలు రాశారని ఆయన అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తప్పకుండా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు.

## జె.యన్.టి.యు ఫలితాలలో 9.85 యస్.జి.పి.ఏ తో రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.



**ఖమ్మం మార్చి 06(ప్రజాక్షేత్రం):** బుధవారం ప్రకటించిన జె.యన్.టి.యు. తృతీయ సంవత్సర ఇంజనీరింగ్ ఫలితాలలో తమ కళాశాల బి.టెక్. డాటాసైన్స్ విద్యార్థిని నూనె ప్రియంవధ సహస్వీ 9.85 యస్.జి.పి.ఏతో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని, మొత్తంగా 12 మంది విద్యార్థులు 9.00 యస్.జి.పి.ఏ. పైగా సాధించటం ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణతో జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో తమ కళాశాలను అగ్రస్థానంలో నిలిపిందని ఆయన తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులు, నాణ్యమైన విద్యాబోధనతో కేవలం సి.యస్.ఈ. లోనే కాక అన్ని విభాగాలలోను సత్తాచాటామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. అటానమస్ హోదా కు తగ్గ రీతిగా ల్యాబ్స్, లైబ్రరీ మరియు ఇతర అత్యాధునిక సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించగలిగామని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ సి.యస్.డి. విభాగములో నూనె ప్రియంవధ సహస్వీ 9.85, ఈ.సి.ఈ లో బుర్రి ఉషశ్రీ, సి.హెచ్. రాధిక, యస్.కె. హాఫీజ్ 9.50, సి.యస్.ఈ. లో యమ్. సాయి దీప్తి 9.4, ఈ.సి.ఈ. లో జి. మనుశ్రీ, యస్. కార్తీక్ 9.35, సి.యస్.ఈ లో యమ్.డి. ఆయేషా 9.25, ఈ.సి.ఈ. లో బి. రిచిత 9.20. సి.యస్.ఈ. సాయి అమూల్య 9.10, ఈ.ఈ.ఈ. లో జి. శ్రీలక్ష్మి, యమ్.డి. సానియా 9.0 యస్.జి.పి.ఏ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు డా అమిత్భంధాజ్, నాగమణి, సరిత తదితరులు పాల్గొన్నారు.


## తహశీల్దార్ కార్యాలయంలో ఎవ్వరి దగ్గర డబ్బులు తీసుకోలేదు డిమాండు చేయలేదు.

### కేవలం అభియోగాలు మాత్రమే

### ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం.

### భవిష్యత్తులో కూడా ఎలాంటి అవినీతికి తావుండదు

### పెద్దేముల్ తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ వెల్లడి.



**పెద్దేముల్ మార్చి 7(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ తాహసిల్దార్ కార్యాలయంలో ఇప్పటివరకు ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవడం గాని ,డిమాండ్ చేయడం, ఆశించడం లాంటిది ఎక్కడ జరగలేదు అని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ వెల్లడించారు.గురువారం ఆయా పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం, నిరాధారమైన ఆరోపణలు తప్ప మేము ఎవరి దగ్గర ఎలాంటి డబ్బులు తీసుకోలేదని స్పష్టం చేశారు.

**ప్రతీదీ ఆన్లైన్ ద్వారానే జారీ చేస్తాము.**

కులం, ఆదాయము ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ , గ్యాప్ సర్టిఫికెట్ , రెసిడెన్సి తదితర సర్టిఫికెట్స్ అన్నీ కూడా మీసేవ ద్వారా అప్లై చేసిన తర్వాత వాటిని కార్యాలయంలో ఆర్ఐ చేత పూర్తిగా ఎంక్వయిరీ చేసి ధ్రువీకరించిన తర్వాతనే అన్ని సర్టిఫికెట్స్ ఇవ్వబడును. కాబట్టి ఏ సర్టిఫికెట్ కి సంబంధించి ఏ ఒక్కరి దగ్గర కూడా ఎప్పుడు డబ్బులు ఆశించలేదు, తీసుకోలేదని తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ స్పష్టీకరించారు.ఈ క్రమంలో ఫిబ్రవరి 17వ తారీఖు నాడు ధరణి ఆపరేటర్ ముస్తఫాకు యాక్సిడెంట్ కావడంతో, వేరే ఆపరేటర్ లేక రెండు రోజుల పాటు ధరణి రిజిస్ట్రేషన్ సేవలు నిలిపివేశాము. మళ్లీ తిరిగి ఫిబ్రవరి 19వ తేదీ నాడు ప్రత్యామ్నాయ ఆపరేటర్ను ఏర్పాటు చేశాము.

**నారాయణపేట పోలేపల్లి జాతర:**


వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నారాయణపేట పోలేపల్లి జాతరలో భాగంగా, సీఎం ప్రోగ్రాం ఉండడం వలన మాకు అక్కడ ప్రత్యేకంగా నియమించడం జరిగింది. దీంతో ఫిబ్రవరి 20 నుండి 23వ తారీకు వరకు ధరణి సేవలు తాత్కాలికంగా నిలిపివేశాము.కాబట్టి తాహసిల్దార్ కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఎవరు కూడా ఎక్కడ డబ్బులు ఆశించలేదు భవిష్యత్తులో కూడా అలాంటివి జరగవు. కేవలం ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడానికి మేము ఉన్నాము.తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన పేద ప్రజలకు పని చేసి పెట్టడమే మా ప్రథమ విధి అని అభివర్ణించారు.

**తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత.**

తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, టైపిస్టు కు సంబంధించి ఎవరు లేకున్నా అందరికంటే ముందు ప్రతి నిత్యం ఉదయం 10 గంటలకే కార్యాలయానికి వచ్చి.. ప్రతి పేద వారి నుండి ధనవంతుని వరకు.. అందర్నీ కూర్చోబెట్టి, వాళ్లను పలకరించి, వారి సమస్యలను విని కలెక్టర్ యొక్క ఆదేశాల మేరకు త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఒకవేళ పరిష్కారం కానివి ఏమైనా ఉంటే సిబ్బంది కొరత వల్ల కొంచెం ఆలస్యం అవుతుంది. దానికి ప్రజలకు క్షమాపణ కోరుతున్నాము అని వెల్లడించారు.

## తాండూర్ లో నేడు కిసాన్ మేళా.

- సమయం ఉదయం 9:30 గంటలకు
- తాండూరు లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద.
- నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొనవచ్చు.
- పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం వెల్లడి.



**తాండూర్ మార్చి 7(ప్రజాక్షేత్రం):** నేడు (శుక్రవారం) వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు వారు.. కిసాన్ మేళాను రైతుల కోసం నిర్వహించడం జరుగుతుంది అని పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం పేర్కొన్నారు. దీంట్లో భాగంగా, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వచ్చునని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం రైతులకు సంబంధించి వ్యవసాయంలో నూతన టెక్నాలజీ గురించి చెప్పడం మరియు వివిధ స్టాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు ప్రతి సంవత్సరం ఒకే విధమైన పద్ధతులలో కాకుండా, నూతన విధానంలో పంటలను పండించడానికి శాస్త్రీయమైన అంశాలను ఈ కార్యక్రమంలో రైతులకు వివరించడం జరుగుతుంది కాబట్టి, ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకించి.. పెద్దేముల్ మండలానికి చెందిన రైతులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని శాస్త్రవేత్తలతో సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

# టిటిడి చైర్మన్ ఫోటోలు వాట్సప్ లో డిపి గా పెట్టుకొని, శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న మోసగాడు అరెస్టు

**తిరుమల,మార్చి 06(ప్రజాక్షేత్రం):**టిటిడి చైర్మన్ ఫోటోలు వాట్సప్ లో డిపి గా పెట్టుకొని,చైర్మన్ పి ఆర్ ఓ అని నమ్మిస్తూ శ్రీవారి భక్తులకు సేవా టికెట్లు, ర్శన టికెట్స్ తీసిస్తానని మోసం చేస్తున్న ఫరూక్ అలియాస్ ప్రసాద్ ను ఈ రోజు తిరుమల టూ టౌన్ సి ఆర్ నెంబర్:18/25 యు/ఎస్ 318(4),319(2),66D ఐటి యాక్ట్ కేసులో అరెస్టు చేశారు.

అక్యూజుడ్ డీటెయిల్స్ అండ్ కేస్ ఫ్యాక్ట్స్:ముద్దాయి ఫరూక్ అలియాస్ ప్రసాద్ వయసు 35 సంవత్సరాలు,చంద్రగిరి నివాసి ప్రస్తుతం నెల్లూరు జిల్లా కొవ్వూరు లో వుంటూన్నాడు. గత 4 నెలల నుండి " తిరుమల సమాచారం " అనే వాట్సాప్ గ్రూపులు లను క్రియేట్ చేసి అందులో సుమారు 600 మెంబర్స్ ను చేర్చి తిరుమల లో శ్రీవారి దర్శనం కావాలంటే నన్ను సంప్రదించండి అని రాసి పోస్ట్ చేసే వాడు.తను టీటీడీ చైర్మన్ కి పి ఆర్ ఓ అని చెప్పుకొంటూ తిరుమల దర్శన టిక్కెట్స్ సమాచారాన్ని గ్రూప్ లో పోస్ట్ చేసేవాడు. దానిని నమ్మిన గ్రూప్ లో ని భక్తులు అతన్ని వాట్సాప్ కాల్ ద్వారా కాంటాక్ట్ అవుతారు, అప్పుడు సదరు ముద్దాయి డిమాండ్ ను బట్టి వారి కి బ్రేక్ దర్శనం చేయిస్తాను అని ఆశ చూపి ఫోన్ పే ద్వారా డబ్బు తీసుకొనేవాడు.తదుపరి భక్తులు టికెట్ గురించి అడిగితే ఎటువంటి సమాధానం ఉండదు.వారి నంబర్ ను బ్లాక్ చేస్తాడు. ఈ విదంగా ఇతడు చాలామంది దగ్గర నుండి సుమారు 80,000/రూపాయులను తీసుకుని మోసం చేసినాడు.ఈ వ్యవహారాల నిమిత్తం ఇతను 2 బ్యాంకు అకౌంట్ లను వాడాడు.ఇందులో ఒకటి వేరే వ్యక్తులది.ఎవ్వరి కి అనుమానం రాకుండా ఉండాలనే ఉద్దేశం తో వేరే వారి బ్యాంక్ అకౌంట్ ను వాడినాడు.అదేవిధంగా ఈ చీటింగ్ కార్యక్రమాల కోసం గాను అతను సుమారు 6 సిమ్ కార్డులను ను ఉపయోగించాడు.

**ముద్దాయి గత చరిత్ర :** పని పాట లేకుండా తిరుగుతూ విలాసాలకు అలవాటు పడి, స్వగ్రామం అయినటువంటి చంద్రగిరి లో అప్పులు ఎక్కువ కావడం అవి తిరిగి కట్టలేక ఒత్తిడి పెరగడంతో మూడు సంవత్సరాలనుండి నెల్లూరు జిల్లా కొవ్వూరు లో అత్తగారి ఇంటి దగ్గర ఉంటూ అక్కడ



కూడా ఈజీ మనీ కి అలవాటు పడి ఈ విధమైన నేరాలు మొదలు పెట్టాడు.

ఇతని పైన గతం లో వున్న కేసు వివరాలు:
1)సి ఆర్ నెంబర్ 39/2010 యు/ఎస్ 379 ఐపిసి ఆఫ్ చంద్రగిరి పిఎస్
2)సి ఆర్ నెంబర్ 40/2010 యు/ఎస్ 379 ఐపిసి ఆఫ్ చంద్రగిరి పిఎస్
3)సి ఆర్ నెంబర్ 42/2010 యు/ఎస్ 379 ఐపిసి ఆఫ్ చంద్రగిరి పిఎస్
పైన తెలిపిన కేసు లో 3 నెలలు జైలు శిక్ష అనుభవించడం జరిగింది.

**అరెస్టు వివరాలు:**

దర్యాప్తులో భాగముగా ఇతని వద్ద నుండి....1.సెల్ ఫోన్, 2 సిమ్ కార్డులు,బ్యాంక్ పాసుబుక్కులు లను స్వాధీనం చేసుకొని ఈ దినము అరెస్టు చేసి జుడీష్యల్ రిమాండ్ కు తరలించడం జరిగింది.

**పోలీసు వారి సూచన:**

ఎట్టి పరిస్థితులలో ఇలాంటి మోసపూరిత ప్రకటనలను, ఇలాంటి దళారులను నమ్మి మోసపోకండి.దర్శనానికి సంబంధించి మీకు ఏవైనా అనుమానాలు ఉంటే...!

టీటీడీ టోల్ ఫ్రీ నంబర్ 155257 ను కానీ అధికారిక వెబ్ సైట్ ttddevasthanams.ap.gov.in tirumala.org ను సందర్శించండి.మీరు నకిలీ దళారీల బారినపడి బాధితులుగా ఉంటే వెంటనే తిరుమల పోలీసు వారిని తగు సమాచారం (1)దళారీల ఫోన్ నంబరు 2)ఫోన్ పే లేదా గూగుల్ పే ట్రాన్సాక్షన్ ఐడి లు 3) స్క్రీన్ షాట్ లు 4)వాట్స్ అప్ సమాచార స్క్రీన్ షాట్ లు... ఇతరములు తో సంప్రదించి తగు న్యాయం పొందండి. తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ :0877 2289027, తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్.:0877 2289031

# గ్రామ గ్రామానికీ బీసీ వాదాన్ని తీసుకెళ్తాం..

## కులగణన పత్రాలు తగులబెడితే సస్పెండ్ చేస్తారా?

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్ మార్చి 06(ప్రజాక్షేత్రం):**బీసీలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడుతుంటే బీసీ నేతలను అణగదొక్కుతున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలను కించపరిస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం నుంచి గ్రామ గ్రామానికి బీసీ వాదాన్ని తీసుకెళ్తామని, బీసీ మేధావులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బీసీ జేఏసీతో కలిసి ముందుకెళ్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పు అని పత్రాలు తగులబెడితే తనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నానంటూ తనను సస్పెండ్ చేయించారని ఆరోపించారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోదన్నారు. ఈ సందర్భంగా ఫ్రేమ్‌లో పెట్టి ఇచ్చిన సస్పెన్షన్ కాపీని ప్రదర్శించారు. బీజేపీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రక్షణ కోసమే బీసీ జనాభా తగ్గించారన్నారు. 2028లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బతకాలని కోరుకుంటున్నానని అన్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే యోచన లేదని ఈ సందర్భంగా చెప్పారు. సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పి.సత్యం వంశరాజ్, గటిక విజయ్‌కుమార్, ఓదేలు యాదవ్, రజని తదితరులుపాల్గొన్నారు.

# నల్గొండలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ కలకలం

**హైదరాబాద్ మార్చి 06(ప్రజాక్షేత్రం):**నల్గొండ జిల్లాలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ కలకలరేగింది. మంగళవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మూడేళ్ల బాలుడిని అపహరించిన దుండగుడి కోసం జిల్లా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అతని తల్లిదండ్రులు బుధవారం పోలీసులను ఆశ్రయించగా, కిడ్నాప్ కేసు నమోదైంది. బాలుడి తల్లిదండ్రులు గత మూడు సంవత్సరాలుగా ఆసుపత్రి ఆవరణలో నివసిస్తున్నారని చెబుతున్నారు. బాలుడు తమ ఇంటి బయట ఆడుకుంటుండగా, ఒక మధ్య వయస్కుడు వచ్చి అతన్ని తీసుకెళ్లాడని చెబుతున్నారు. అపహరణ సీసీటీవీ కెమెరాల్లో రికార్డైంది. పోలీసులు ఆ వ్యక్తిని గుర్తించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కిడ్నాపర్ రైల్వే స్టేషన్ వైపు వెళ్లాడని భావిస్తున్నారు. అయితే, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లోని ఫుటేజీలలో కూడా కిడ్నాపర్ కనిపించలేదు. దీంతో బాలుడు నల్గొండ పట్టణంలో ఎక్కడో దాగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కిడ్నాప్ చేయబడిన బాలుడిని పట్టుకోవడానికి పోలీసు అధికారులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు



# ఏసిబి వలకు చిక్కిన ధర్మపురి మున్సిపల్ కమిషనర్



**ధర్మపురి రూరల్, మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఏసీబీ వలలో ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ చిక్కుకున్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రూ. 20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ ప్రజల మనసు గెలిచిన ప్రసన్న హరికృష్ణ

**కోహెడ, మార్చి 06(ప్రజాక్షేత్రం):**మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు ప్రధాన జాతీయ జాతీయ పార్టీలతో పోటీపడి ప్రధాన పార్టీ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టించి దాదాపు సమానమైన ఓట్లు సాధించిన ప్రసన్న హరికృష్ణ ధన రాజకీయాలనుండి ప్రజాస్వామ్య రక్షానకోసం ఓటుకు నోటు అనేది భవిష్యత్ రాజకీయాల్లో ఉండకూడదని పట్టభద్రుల ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాలలోకి అడుగుపెట్టాడని మొదటిసారి ఎన్నికల్లో నిలబడి దాదాపు 60,146 మొదటి ప్రాధాన్యతా ఓట్లను సంపాదించి ప్రజల మనసు గెలిచాడని ప్రసన్న హరికృష్ణ టీం సిద్దిపేట, మెదక్ జిల్లాల ఇంచార్జి డాక్టర్ తుమోజు జగదీశ్వరా చారి కోహెడలో పత్రిక ప్రకటన తెలియజేశారు. ప్రసన్న హరికృష్ణ భవిష్యత్తు రాజకీయాలలో కీలక నేతగా ఎదుగుతారని కావున మంచి వివువలతో కూడిన రాజకీయం కోరుకున్నవాళ్లంతా తనతో కలిసిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు డబ్బు, అధికార బలంతో ఎన్నికలలో ఓటర్లను మభ్యపెట్టి గెలిచారని ఇలాంటి నీతి మాలిన రాజకీయాలకు స్వస్తి పలకాలని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను పక్కన బెట్టి రెండు జాతీయ పార్టీలు కలిసి కుట్రపన్ని ఒక బీసీ బిడ్డను ఓడగొట్టారని పేర్కొన్నారు. పట్టభద్రులతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను ఎన్నికలలో నిలబెట్టి శాసనమండలిని మరోసారి రాజకీయ నాయకుల పునరావాస కేంద్రంగా మార్చడానికి ప్రయత్నించారని దుయ్యబట్టారు.దమ్ముంటే భవిష్యత్ రాజకీయాలలో డబ్బులు, మద్యం లేని రాజకీయాలను ప్రోత్సహించాలని వివువలు గల రాజకీయలు చేయాలని అలాంటి నాయకులకు మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. ప్రసన్న హరికృష్ణ మళ్ళీ ఉద్యోగంలో చేరాబోరని పట్టభద్రుల, ప్రైవేట్ ఉద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం కృషి చేస్తారని తెలియజేశారు. భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

# బాలికల గురుకుల సీఈవో పాఠశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

**దేవరకొండమార్చి 06(ప్రజాక్షేత్రం):** దేవరకొండ బాలికల గురుకుల సీఈవో పాఠశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో పాఠశాలలో ఉన్న చెత్తా, చెదారం తొలగించే పనులు నిమగ్నం చేసి విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఈనెల 5వ తారీఖున ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు సెంటర్ గా ఉన్నటువంటి పాఠశాల అక్కడ ఉన్నటువంటి పరిశుభ్రత సిబ్బందితోటి శుభ్రం చేయాల్సింది ఉండగా. విద్యార్థులతో తమ పనులు చేపిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూటువంటి ప్రిన్సిపాల్ ని తక్షణమే ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలని అన్నారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగానే నెల రోజుల క్రితం జరిగినటువంటి ఫేర్వెల్ డే ఫంక్షన్ గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిపూట హాస్టల్ విద్యార్థులో ప్రవేశించి వచ్చి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ప్రిన్సిపాల్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల్లో చదువు దూరం చేస్తున్నటువంటి ప్రిన్సిపాల్ ని చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల అధ్యక్షుడు రామావత్ రాజేష్, కె.సంతోష్, ఆంజనేయులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ ఎమ్మెల్యేకు చెప్పరా..

- ఇన్ని రోజులకు గుర్తొచ్చాన..
- డంపింగ్ యార్డ్ విషయంలో కలిసిన గుమ్మడిదల ప్రజలతో ఎమ్మెల్యే గూడెం..

**పటాన్ చెరు మార్చి 06(ప్రజాక్షేత్రం):**డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు చేసుకొని నెల రోజులుగా నిరసనలు, రిలే దీక్షలు చేస్తూ లోకల్ ఎమ్మెల్యేకు చెప్పరా.... ఇన్నాళ్లకు నేను గుర్తొచ్చానా అంటూ పటాన్చెరు క్యాంప్ కార్యాలయంలో గురువారం తనను కలిసిన గుమ్మడిదల ప్రజలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక్కింత ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు అధికార పార్టీలో ఉన్నారని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం విషయంలో మిమ్మల్ని కలిసేందుకు వెనుకాడమని వారు చెప్పగా.. తాను ప్రతిపక్షంలో ఉన్నానని ఎమ్మెల్యే అన్న మాటల వీడియోలు ప్రస్తుతం పటాన్ చెరు నియోజకవర్గంలోని వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నాయి. మరోపక్క మహిపాల్ రెడ్డి పార్టీ మారుతాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇటీవలే



ముఖ్య అనుచరులతో పార్టీ మారే విషయమై ఎమ్మెల్యే చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

**ఖానాపూర్ మార్చి 06(ప్రజాక్షేత్రం):**నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి డాక్టర్ ఏ శరత్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని నూతన ఐటీడీఏ భవన నిర్మాణానికి 15 కోట్లు నూతన స్టడీ సర్కిల్ నిర్మాణానికి రెండు కోట్లు, రాజ్ గోండ్ సేవా సమితి గుసాడిగుట్ట వద్ద నూతన భవన నిర్మాణానికి ఒక కోటి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

## తెలంగాణ ఉద్యమకాల జేఏసి డిమాండ్

**ముషీరాబాద్ మార్చి 06(ప్రజాక్షేత్రం):**తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,సీనియర్ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్, జేఏసీ సెక్రటరీ జనరల్ టీ ప్రఫుల్ రాం రెడ్డి అన్నారు. బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే సందర్బంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం కే రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, రేవంత్ ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలను లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు కవరేజ్ చేశారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మికాంతం, చర్చల చంద్రన్న ప్రసాద్,డోలక్ యాదగిరి, పెద్ద యాదగిరి,అంజలి, జర్నలిస్టులు పి కరుణాకర్, బి శ్రీనివాస్, నర్సింహా, అఖిలేష్, ఎం కిరణ్, సత్యం, గణేష్, శేఖర్,అనిల్, శ్రీధర్, రహీమ్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ఆశావర్కర్‌పై లైంగికదాడి పాల్పడిన నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**హైదరాబాద్ మార్చి 06(ప్రజాక్షేత్రం):**జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత మహిళ అయిన ఆశావర్కర్ డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక కామాందుడు దౌర్జన్యం చేసి, బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఘటన జరిగి వారం రోజులవుతున్నా, నిందితున్ని పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చేయలేదు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల రక్షణకోసం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో బాధితురాలికి సరైన వైద్యం అందించలేదు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి, బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలి. బాధితురాలికి సరైన వైద్యం అందించాలని, ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేస్తున్నది.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన బందోబస్తు

**వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ మార్చి 06(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు.



# ఆంధ్రులకు మరింత సేవ!

**ఏపీ ప్రజలకు ఎన్డీఏ సేవ చేస్తూనే ఉంటుంది**
**కొత్త శిఖరాలకు ఆంధ్రా అభివృద్ధి ప్రయాణం**
**కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు**
**ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్**

**న్యూ ఢిల్లీ, మార్చి 06(ప్రజాక్షేత్రం):**

తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గెలిచిన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్విట్టర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టిన పోస్టును మోదీ గురువారం రీపోస్ట్ చేశారు. 'కేంద్రం, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణలో గెలిచిన మల్క కొమరయ్య, అంజిరెడ్డికి కూడా అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి ఏపీలోని ఎన్డీయే పక్షాల తరఫున సీఎం చంద్రబాబు మార్చి 4న ధన్యవాదాలు తెలిపారు. మోదీ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో మరిన్ని విజయాలు దక్కుతాయని వెల్లడించారు. ఎన్డీయే పాలనలో అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు ఎక్స్ వేదికగా ఆశించారు.



## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని వణికిస్తున్న అంతుచిక్కని వ్యాధి

**ఒకే నెలలో 13 మంది మృత్యువాత**

**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** గుర్తుతెలియని వ్యాధితో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించినట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్యసేవలు అందిస్తోంది. బాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ మిస్టరీ వ్యాధి వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. "వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికి గల కారణాలను పరిశీలిస్తున్నాం" అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం.. వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామస్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్‌కు గురై, అనారోగ్యానికి పాలవుతున్నారని తెలిపారు.

## ఈ దొంగల తీరే వేరు!

- రూ.90 లక్షల జుట్టుని ఎత్తుకెళ్లిన దుండగులు
- బెంగుళూరులో వింత ఘటన

**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఎవరూ లేని సమయంలో దొంగలు ఇళ్లల్లోకి దూరి విలువైన వస్తువులు, బంగారం, నగదు చోరీ చేయడం చూస్తుంటాం. లేదా దుకాణాలు, జ్యువెలరీ, మొబైల్ షాపులను లక్ష్యంగా చేసుకొని సొమ్ము, వస్తువులు దోచుకుంటుంటారు. కానీ, బెంగళూరులో వింత ఘటన చోటుచేసుకుంది. కొందరు దుండగులు జుట్టు కాజేశారు. దీని విలువ దాదాపు రూ.కోటి ఉంటుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లక్ష్మీపూర్ క్రాస్‌లోని ఓ గోదాములో విగ్గుల తయారీకి ఉపయోగించే జుట్టును నిల్వ ఉంచారు. వీటిని చైనా, బర్మా, హాంకాంగ్‌కు ఎగుమతి చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఆరుగురు దుండగులు వాహనంలో వచ్చి గోదాములోని జుట్టుతో పరారయ్యారు. దీని విలువ సుమారు రూ.90 లక్షల నుంచి రూ.కోటి ఉంటుందని అంచనా. ఈ ఘటన ఫిబ్రవరి 28న చోటు చేసుకోగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. గోదాము యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొందరు వ్యక్తులు వాహనంలో వచ్చి జుట్టును ఎత్తుకెళ్లిన దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యింది. విగ్గుల తయారీ కోసం జుట్టును కొనుగోలు చేసేందుకు ఇటీవల చైనా నుంచి కొందరు గోదాముకు వచ్చారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన జరిగినట్లు యజమాని వెల్లడించారు. తెలిసిన వ్యక్తులే ఈ చర్యకు పాల్పడే అవకాశం ఉన్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తంచేశారు. నిందితుల కోసం గాలింపు చేపట్టారు. కాగా.. అదే నెలలో ఏటీఎంలో చోరీ జరిగింది. సినీ ఫక్కీలో ఆరుగురు దుండగులు రూ.50 లక్షలకు పైగా కాజేశారు.

## ముస్లిం దేశాలపై ట్రావెల్ నిషేధం?

- మరో కీలక నిర్ణయం తీసుకోనున్న ట్రంప్
- ఆఫ్ఘాన్, పాకిస్థాన్ పై ట్రావెల్ బ్యాన్
- ఆ దేశాల వలసదారులపై తీవ్ర ప్రభావం



**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాల నుంచి వచ్చే వారిపైనా నిషేధం విధించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. భద్రతా కారణాల దృష్ట్యా ట్రంప్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకోనుందని, వచ్చే వారమే ఇది అమల్లోకి రానున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైన సమయంలోనూ కొన్ని ముస్లిం దేశాల పౌరులను అమెరికాలోకి అనుమతించడంపై నిషేధం విధించారు. అనేక పరిశీలన అనంతరం 2018లో అక్కడి సుప్రీం కోర్టు కూడా ఆ నిర్ణయాన్ని సమర్థించింది. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జో బైడెన్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసింది. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అనేక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ఇందులో అమెరికాలోకి ప్రవేశించే విదేశీయులను నుంచి జాతీయ భద్రతా ముప్పు పొంచి వుందా అన్న విషయాన్ని ముందే గుర్తించే కార్యనిర్వాహక ఆదేశంపైనా సంతకం చేశారు. దీని ప్రకారం, పాక్షికంగా లేదా పూర్తిగా ప్రయాణ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను రూపొందించి మార్చి 12లోగా సమర్పించాలని కేబినెట్ సభ్యులను ఆదేశించారు. ఇందులో భాగంగా పూర్తిగా నిషేధం కోసం సిఫార్సు చేసిన జాబితాలో అఫ్గానిస్థాన్ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో పాకిస్థాన్‌ను కూడా చేర్చనున్నట్లు సమాచారం. అఫ్గాన్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ఉన్న అమెరికా సేనల కోసం పని చేసిన స్థానికులపై తాలిబన్లు ప్రతీకారం తీర్చుకోనున్నారనే భయాలు స్థానికుల్లో నెలకొన్నాయి. ఈ క్రమంలో వేలాది మంది అఫ్గాన్ పౌరులు అమెరికాలో శరణార్థులు లేదా ప్రత్యేక వలసవాదుల కింద వీసా పొందారు. ఒకవేళ నిషేధం అమల్లోకి వస్తే వీరందరిపై తీవ్ర ప్రభావం చూపనుందని తెలుస్తోంది.

# ఏపీకి మేమున్నాం..

- ఆంధ్రప్రదేశ్‌కు ఏ లోటు లేకుండా చూస్తాం
- విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చాం
- అమరావతి నిర్మాణానికి రుణాలు ఇప్పిస్తున్నాం
- రాష్ట్రాభివృద్ధికి అన్నింటా సంపూర్ణ సహకారం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ



**విశాఖపట్నం,మార్చి 06(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్‌కు ఏ లోటు లేకుండా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చామని, రాజధాని అమరావతి నిర్మాణానికి రుణాలు ఇప్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధికి అన్నింటా కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు. గురువారం విశాఖపట్నం పర్యటనలో బిజిబిజీగా గడిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంగా కాదు, బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నామని తెలిపారు. 'కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టాక దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో, రెండో చర్చ విశాఖలో నిర్వహించాం. వివిధ వర్గాల ప్రజలను కలిసి సలహాలు, సూచనలు తీసుకున్నాం. పోలవరం ప్రాజెక్ట్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం. ఇతర దేశాల తరహాలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే ఆదాయ వనరులు పెంచుకోవాలి. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాం' అని నిర్మలమ్మ వెల్లడించారు.

**అమెరికా సుంకాల మోతపై..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి చర్చలు జరుపుతాం. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుంది. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశాం. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తాం. ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుంది. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం, కొనని వారు చెల్లించరు' అని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## అలంకార బొమ్మలుగా కూర్చుంటే ఏం లాభం?

- తమిళగ వెట్రి కళగం చీఫ్ విజయ్
- కేంద్రంపై పోరాటానికి సిద్ధం అవ్వాలని పిలుపు



**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** దేశంలో తాజా జనాభా లెక్కల ప్రకారం ఎంపీల సంఖ్య పెంచి, వారిని అలంకార బొమ్మలుగా కూర్చొబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ ప్రశ్నించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి ఏదైనా అన్యాయం జరుగుతుందని తెలిస్తే అన్ని పార్టీలతో కలిసి టీవీకే పోరాటం చేస్తుందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని 84వ ఆర్టికల్ సవరణ మేరకు లోక్‌సభ సీట్ల పునర్విభజనను 2026 వరకు నిలుపుదల చేసారన్నారు. ఆ తర్వాత పునర్విభజనపై కేంద్రం దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. అయితే, ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన చేస్తారన్న విషయంపై స్పష్టత లేదన్నారు. లోక్‌సభలో సీట్ల సంఖ్య పెం చాలన్నా, తగ్గించాలన్నా.. మరోమారు రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఈ పునర్విభజన ఏ విధంగా జరిగినా అందులో జనాభా సంఖ్య మాత్రం ప్రధాన ప్రాతిపదికంగా ఉంటుందనేది బహిరంగ రహస్యమన్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉందన్నారు. గడిచిన 50 యేళ్ళుగా విద్య, వైద్యం, కుటుంబ నియంత్రణ వంటి అంశాలపై తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు రూ.కోట్లు వెచ్చించి, విజయం సాధించాయన్నారు. ఇప్పుడది దక్షిణాది రాష్ట్రాలకు అపార మైన నష్టాన్ని చేకూర్చుతుందన్నారు. ఇప్పటికే ఒక రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లుంటే ఇతర రాష్ట్రాల కంటే ఆ రాష్ట్రం ఎంతో శక్తివంతంగా ఉంటుందన్నారు. పునర్విభజన వల్ల ఈ సీట్ల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే యూపీ లేదా బీహార్ వంటి రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరిగితే దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించజాలమన్నారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని 888 మంది ఎంపీలు కూర్చొనేలా కేంద్ర తీర్చిదిద్దడం వెనుక దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా తెలుస్తుందన్నారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి హాని కలగకుండా ఇతర రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా పునర్విభజన చేసినప్పటికీ దాన్ని కూడా అంగీకరించలేమన్నారు. ఎంపీల సంఖ్య పెంచుకుని వారిని అలంకార బొమ్మలుగా కూర్చోబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. లోక్‌సభ, శాసనసభ సభ్యుల సంఖ్య తక్కువ అనేది ప్రజాసమస్య కాదన్నారు. దానికంటే అనేక సమస్యలు సమాజంలో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం పాలకులు దృష్టిసారించాని కోరారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును లక్షల కోట్ల రూపాయలను ఎంపీల జీతభత్యాలకు, ఇతర సౌకర్యాలకు ఖర్చు

## యువకుల వేధింపులు.. ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక



**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** ఉత్తర భారతంలో రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయి. హర్యానాలో 12వ తరగతి చదువుతున్న అమ్మాయి బలవన్మరణానికి పాల్పడింది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటన బుధవారం గన్నౌర్‌లో చోటుచేసుకున్నది. తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లైంగికంగా వేధించడం వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితురాలి తండ్రి తెలిపాడు. ఖాన్‌పూర్ కలాన్‌లో ఉన్న భగత్ ఫూల్ సింగ్ మెడికల్ కాలేజీకి ఆ అమ్మాయి మృతదేహాన్ని పోస్టు మార్టమ్ కోసం జీఆర్పీ పోలీసులు తరలించారు. ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఆ ముగ్గుర్నీ విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. ఇవాళ తుషార్ అనే వ్యక్తిని కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నారు. గన్నౌరు నుంచి బోద్వాల్ మజ్రీ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ముందు దూకి విద్యార్థిని సూసైడ్ చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో జోగిందర్ సింగ్ తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు. తుషార్, కమల్, మంజీత్ అనే ముగ్గురు యువకులు తన కూతుర్ని లైంగికంగా వేధించినట్లు తండ్రి పేర్కొన్నారు. వేధింపులు తట్టుకోలేక తన కూతురు సూసైడ్ చేసుకున్నట్లు తండ్రి తన ఫిర్యాదులో తెలిపాడు. ఐపీసీ, పోక్సో చట్టాల ప్రకారం కేసును నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లు ఉందని, అంటే ఈ కేసులో పోక్సో చట్టం వర్తించకపోవచ్చు అని గన్నౌరు జీఆర్పీ సురేశ్ కుమార్ తెలిపారు.

## బీజేపీలో కొత్త ఉత్తేజం.. ఆ ఎన్నికల్లోనూ పాగా వేసేందుకు ప్లాన్

**హైదరాబాద్, మార్చి 06 (ప్రజాక్షేత్రం):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్తేజం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ వచ్చి చేరింది. ఈ జోష్‌తోనే రాబోయే ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో వర్కౌట్ అయిందని కమలనాథులు అంటున్న మాట. ఇక అదే ఫార్ములాతో వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్లాన్ వేయాలని చేస్తోంది బీజేపీ. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. కాగా.. గురువారం బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీ (టీచర్ ఎమ్మెల్సీ , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) లపై గ్రాండ్ గా సంబురాలు చేసుకోనున్నారు.

**ఎమ్మెల్సీల విజయంపై మోదీ అభినందనలు..**

కాగా..కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. ఆ పార్టీ బలపరిచిన మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతో టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ - అదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేంద్ర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోల్ కాగా, 28,686 ఓట్లు చెల్లకుండా పోయాయి. చెల్లుబాటైన 2,23,343 ఓట్లలో గెలుపు కోసం 1,11,672 ఓట్లను కోటా ఓట్లుగా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు పూర్తయ్యాక బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 70,565 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థికి 60,419 ఓట్లు వచ్చాయి. ఏ అభ్యర్థికీ గెలుపు టార్గెట్ కోటా అయిన 1,11,672 ఓట్లు రాలేదు. మిగిలిన 53 మంది కలిపి 16,684 ఓట్లు పోలయ్యాయి. దీంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. రెండో ప్రాధాన్యత ద్వారా బీజేపీ అభ్యర్థికి 98,637 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 93,531 ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5,106 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

**మోదీ అభినందలు**

తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. "బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను" అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.




## ఇండియాకు అప్పగిస్తే నన్ను చంపేస్తారు

**అమెరికా సుప్రీంకోర్టును కోరిన ముంబై ఉగ్రదాడి నిందితుడు**



**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** 2008 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవుర్ రాణా అమెరికా సుప్రీంకోర్టులో అభ్యర్థన పెట్టుకున్నాడు. భారత్‌కు తనను అప్పగించవద్దు అని కోరాడు. రాణా అప్పగింతకు ట్రంప్ సర్కార్ ఇటీవల పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. అయితే ఇండియాకు తనను అప్పగిస్తే, ఆ దేశం తనను చిత్రహింస పెడుతుందని తన అభ్యర్థన లేఖలో అమెరికా సుప్రీంకోర్టుకు తెలిపాడు. అప్పగింతపై తక్షణమే స్టే విధించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని రాణా కోరాడు. ఉగ్రదాడి కేసులో ఇండియాలో విచారణ చేపడితే, తాను ఎక్కువ కాలం జీవించలేనని రాణా తన అభ్యర్థనలో వెల్లడించాడు. ఒకవేళ స్టే ఇవ్వకుంటే, దీనిపై సమీక్ష ఉండదని, అమెరికా కోర్టులు తమ పరిధిని కోల్పోతాయని, ఇక రాణా సజీవంగా ఉండలేరని సుప్రీం కోర్టు పిటీషన్‌లో తెలిపాడు. పాకిస్తాన్ మూలాలు ఉన్న ముస్లింను కాబట్టి.. ఒకవేళ భారత్‌కు అప్పగిస్తే, తనను ఆ దేశం వేధిస్తుందన్నాడు. గతంలో పాక్ ఆర్మీలో చేశానని, 2208 ముంబై దాడులతో లింకుందని ఆరోపిస్తున్నారని, తన ఆరోగ్యం దృష్ట్యా భారత్‌కు తనను అప్పగించవద్దు అని ఆయన కోరాడు. 2023 మానవ హక్కుల నివేదిక ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం మైనార్టీలను వ్యవస్థీకృతంగా వివక్షకు గురిచేస్తున్నదని, అక్కడ ప్రభుత్వం చాలా నిరంకుశంగా మారిందని, ఒకవేళ భారత్‌కు అప్పగిస్తే తనకు చిత్రహింస జరుగుతుందని తన అభ్యర్థనలో రాణా పేర్కొన్నాడు. పాకిస్థానీ అమెరికా ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సన్నిహితుడు తహవూర్ రాణా. 2008, నవంబర్ 26వ తేదీన ముంబైలో జరిగిన ఉగ్ర పేలుళ్లలో హేడ్లీ ప్రధాన నిందితుడు. రాణాకు పాక్‌లోని లష్కరే తోయిబా, ఐఎస్ఐ ఉగ్ర సంస్థలతో లింకు ఉన్నది.

## ట్రైన్ ట్రాక్ పై చెత్తను పడేసిన రైల్వే ఉద్యోగి

- నెట్టింట వైరల్ అవుతున్న వీడియో
- స్పందించిన రైల్వే సేవా

**నేషనల్ బ్యూరో మార్చి 06(ప్రజాక్షేత్రం):** స్వచ్ఛ భారత్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుంటే.. కొందరు అవేవీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. చెత్తనంతా బహిరంగ ప్రదేశాల్లో పడేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారు. తాజాగా ఓ రైల్వే ఉద్యోగి కదులుతున్న రైలు నుంచి చెత్తనంతా పట్టాలపై పడేస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 49 సెకండ్ల నిడివిగల ఆ వీడియోలో ఓ రైల్వే ఉద్యోగి రైల్లోని చెత్తనంతా పట్టాలపై పడేస్తూ కనిపించారు. రైల్లోని డస్ట్‌బిన్‌లో ఉన్న చెత్తనంతా డోర్‌లో నుంచి ట్రాక్‌పైకి పడేశాడు. అతను ఓ సీనియర్ ఉద్యోగిలా తెలుస్తోంది. రైల్లో ఉన్న ప్రయాణికులు ఈ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేయగా ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సదరు ఉద్యోగిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఈ ఘటనపై రైల్వే సేవా స్పందించింది. భారతీయ రైల్వేలో చెత్త పారేయడానికి ప్రత్యేక యంత్రాంగం ఉందని తెలిపింది. నిబంధనలను ఉల్లఘించిన ఆన్ బోర్డ్ హౌస్ కీపింగ్ సర్వీసెస్ సిబ్బందిని విధుల నుంచి తొలగించినట్లు పేర్కొంది. అతడికి భారీ పెనాల్టీ కూడా విధించినట్లు తెలిపింది.



# బాలీవుడ్‌కు గుడ్‌బై చెప్పి సౌత్ ఇండస్ట్రీకి వచ్చేసిన స్టార్ డైరెక్టర్



హిందీ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ బాలీవుడ్ సినిమాలకు గుడ్‌బై చెప్పేశాడు. హిందీ చిత్ర పరిశ్రమను వీడుతున్నట్లు ఆయన ప్రకటించాడు. ఈ క్రమంలో పలు కీలక వ్యాఖ్యలు చేశాడు. హిందీ ఇండస్ట్రీ చాలా విషపూరితంగా మారిపోయిందని ఆయన అసహనం వ్యక్తంచేశాడు. ఇక్కడ మేకర్స్ ఆలోచనలు చూసి పిచ్చెక్కుతోందని, ముంబైని వదిలేసి సౌత్ ఇండస్ట్రీలో సెటిలైపోతున్నట్లు ఆయన పేర్కొన్నాడు. దక్షిణాది చిత్రపరిశ్రమ ని చూసి అసూయ చెందుతున్నానని, సౌత్ ఇండస్ట్రీలాగా ఇక్కడ (బాలీవుడ్‌లో) ప్రయోగాలు చేయడం కష్టమని ఆయన చెప్పాడు.

బాలీవుడ్‌ను వదిలేసిన అనురాగ్ కశ్యప్ తాజాగా బెంగళూరుకు వచ్చేశాడు. ఈ క్రమంలో ఆయన ఇలా చెప్పాడు. 'నేను బాలీవుడ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకొనే ఇక్కడకు (బెంగళూరు) వచ్చాను. బాలీవుడ్ చిత్రపరిశ్రమ చాలా దారుణంగా తయారైంది. సినిమా ప్రారంభం నుంచీ వ్యాపారం గురించే మాట్లాడుతూ ఉంటారు. ఎలా అమ్ముదాం, మనకెంతొస్తుంది..? ఇదే చర్చ.. దీనివల్ల సినిమా తీసేటప్పుడు ఆ సంతోషాన్ని మిస్ అవుతున్నాను. హిందీలో ప్రతిఒక్కరూ సాధ్యం కాని టార్గెట్‌లతో సినిమాను ప్రారంభిస్తున్నారు. రూ.500 కోట్లు, రూ.800 కోట్లు వచ్చే సినిమాలను మాత్రమే తీయాలని ఎక్కువగా ప్లాన్ చేస్తుంటారు. దీంతో అక్కడ ప్రతిభ, కొత్తదనానికి ఛాన్స్ లేకుండా పోయింది.' అని ఆయన తెలిపాడు. ఇక నుంచి తాను పూర్తిగా సౌత్ ఇండస్ట్రీ సినిమాల్లోనే ఉంటానని ఆయన చెప్పాడు.

# లవ్‌లో పడ్డ శ్రీలీల..

## ఎవరితోనో తెలుసా..?



శ్రీలీల.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్‌లో అమ్మడికి స్పెషల్ ఫ్యాన్‌బేస్ ఉంది. ఇటీవల విడుదలైన పాన్ ఇండియా సినిమా 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ స్పెషల్ సాంగ్‌కు చిందేసిన ఈ చిన్నది.. తన డ్యాన్స్‌తో అందరికీ కిక్కెచ్చింది. అమ్మడి దెబ్బకు బీటౌన్ ఆడియన్స్ కూడా కళ్లు తేలేశారు. పుష్ప 2 తర్వాత అమ్మడికి బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆఫర్ కోసం బీటౌన్ వెళ్లిన చిన్నది అక్కడే ప్రేమలో పడిందని ప్రస్తుతం టాక్ నడుస్తోంది. శ్రీలీలను ప్రేమలో దించింది మరెవరో కాదు.. బాలీవుడ్ యంగ్ హీరో కార్తిక్ ఆర్యన్ అన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్‌తో మెడాక్ ఫిల్మ్ ఆఫీస్ దగర్గ ఫొటోలకు ఫోజులిచ్చి బీటౌన్ ఎంట్రీకి రెడీ అయ్యినట్లు హింట్ ఇచ్చింది భామ. కానీ ఇబ్రహీంతో కాకుండా కార్తిక్ ఆర్యన్‌తో సినిమా సెట్ చేసుకుంది. భూల్ భూలయ్యా3 భారీ హిట్ తర్వాత అనురాగ్ బసు దర్శకత్వంలో మూవీకి కమిటయ్యాడు కార్తిక్ ఆర్యన్. ఇందులోనే శ్రీలీల హీరోయిన్ గా కన్ఫమ్ అయ్యింది. సారా అలీఖాన్‌తో బ్రేకప్ తర్వాత సింగిల్‌గా ఉన్న ఈ స్టార్ హీరో రీసెంట్లీ శ్రీలీలతో మింగిల్ అయ్యాడని బాలీవుడ్ మీడియా అంటోంది. ఈ ప్రాజెక్ట్ ఫస్ట్ లుక్ రిలీజైన నాటి నుండి ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ ఉందని బీటౌన్ లో వార్తలు వస్తున్నాయి. కాగా రీసెంట్లీ కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల కనిపించే సరికి ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న వార్తలు బలం పుంజుకున్నాయి. ఆ పార్టీలో శ్రీలీల డ్యాన్సులేయడం, కార్తీక్ తన ఫోనులో ఆమెను క్యాప్చర్ చేసిన వీడియోలు నెట్టింట్లో చక్కర్లు కొట్టడంతో ఆ రూమర్లకు బలాన్ని ఇచ్చినట్లయ్యింది. మరి ఈ రూమర్లకు శ్రీలీల చెక్ పెడుతుందో లేదో.

# వెయ్యి మందితో మెగా హీరో బడా ప్లాన్

పాన్ ఇండియా.. ప్రస్తుతం ప్రతి హీరో గోల్ ఇది. హీరోలదే కాదు.. దర్శకులు, నిర్మాతలు కూడా దీనిపైనే ఫోకస్ పెడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న పాన్ ఇండియా ట్రెండ్.. నిర్మాతల మైండ్ సెట్‌ను కూడా మార్చేసింది. పాన్ ఇండియా అని చెప్పి భారీ బడ్జెట్‌లో సినిమాలు తీయడానికి ఏ నిర్మాత శంకోచించడం లేదు. ఇలా తీస్తున్న ప్రతి సినిమాలో ఏ అంశాన్ని వదిలి పెట్టడం లేదు. మ్యూజిక్, డ్యాన్స్, సాంగ్స్‌కు కూడా పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మెగా హీరో సాయి దుర్గా తేజ్ అప్‌కమింగ్ సినిమాలో ఒక పాటను ఔరా అనేలా క్రియేట్ చేస్తున్నారట నిర్మాతలు. సాధారంగా పాట అంటే హీరో హీరోయిన్లతో పాటు పది, ఇరవై మంది డ్యాన్సర్లు ఉంటారు. కొన్ని ప్రత్యేక పాటలకు ఒక వందమందిని పెడుతుంటారు. కానీ సాయి దుర్గా తేజ్ అప్‌కమింగ్ మూవీ 'సంబరాల ఏటిగట్టు' సినిమాలో ఒక పాటకు మాత్రం కనివినీ ఎరుగని రీతిలో 1000 మంది బ్యాగ్రౌండ్ డ్యాన్సర్లు ఉండనున్నారట. ప్రస్తుతం దినేష్ మాస్టర్ కొరియోగ్రఫిలో ఒక లావిష్ సాంగ్ చిత్రీకరణ జరుగుతోంది. అయితే ఈ పాటలో ఏకంగా 1000 మంది డ్యాన్సర్లు పాల్గొనబోతున్నారట. ఈ సాంగ్ సినిమాలో విజువల్ ట్రీట్ గా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ పాట చిత్రీకరణకు సంబంధించిన విశేషాలు, ఖర్చు చేసిన బడ్జెట్ వివరాలు ఫిల్మ్ నగర్ లో చర్చనీయాంశంగా మారింది. ఈ విజువల్ వండర్‌ను చూడాలంటే సెప్టెంబర్ 25 వరకు ఆగాల్సిందే.







# పవన్ ఫ్యాన్స్‌లో 'ఓజీ' టెన్షన్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానుల్లో 'ఓజీ' టెన్షన్ మొదలైంది. ఆ సినిమా ఈ ఏడాదైనా వస్తుందా? అన్న అనుమానం వారిలో కలుగుతుంది. 'ఓజీ' షూటింగ్ డిలే అవుతుండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం పవన్ కల్యాణ్ పాలిటిక్స్‌తో బిజీబిజీగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న క్రమంలో ఆయన సినిమాలపై ఫోకస్ పెట్టలేకున్నారు. అందువల్లే ఆలస్యం అవుతున్న సినిమాల్లో 'ఓజీ' ఒకటి. ఈ సినిమాపై ఇప్పటికే అభిమానుల్లో ఆకాశమంత అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో పవన్ లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. పవర్ స్టార్ నుంచి ఇలాంటి పవర్ ఫుల్ క్యారెక్టరే కోరుకున్నామని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ లుక్ అదిరిపోయింది. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ సినిమాలలో ఒక మంచి లుక్ అంటే ఈ సినిమా లుక్ అనే చెప్పాలి. ఇక ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తిగావచ్చింది. మహా అయితే ఇంకా ఒక పదిహేను రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని మూవీ టీమ్ నుంచి అందుతున్న సమాచారం. కానీ ఆ షూటింగ్ పూర్తి కావాలంటే పవన్ డేట్స్ కావాలి. కానీ ప్రస్తుతం ఆయన డేట్స్ ఇచ్చే పరిస్థితుల్లో లేకోవడంతో.. ఈ సినిమా ఇంకా ఎంత ఆలస్యమవుతుందా అని అభిమానులు కలతచెందుతుంది. ఈ సినిమాకి ఇంకా 12 రోజుల పాటు పవన్ కళ్యాణ్ డేట్స్ కేటాయిస్తే పూర్తవుతుంది. కానీ ఆ 12 రోజులకు ఎప్పుడు డేట్స్ కేటాయిస్తారు? అనే విషయం మీద క్లారిటీ లేదు. సుజిత్ సహా ఆయన టీం పవన్ ను ఎన్నోసార్లు అప్రోచ్ అయింది. కానీ ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ ఎప్పుడుస్తుందా? అని అభిమానుల్లో టెన్షన్ పెరిగిపోతోంది.